నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 14, డిసెంబర్ 2022 | 16 పేజీలు






## 16 నుంచి యాదాద్రిలో ధనుర్మాస ఉత్సవాలు

యాదగిరిగుట్ట, డిసెంబర్ 13, ప్రభాతవార్త

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఈ నెల 16వ తేదీ నుంచి 30 రోజులపాటు వచ్చేనెల 15వ తేదీ వరకు ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో గీత తెలిపారు. మంగళవారం వివరాలు తెలుపుతూ ఉదయం 4:30 నుండి

2లో...

## ధ్రువపత్రాల జారీలో డిజిటల్.. కీలకం

**చిట్యాల రూరల్, ప్రభాతవార్త :** గ్రామాల్లో అభివృద్ధి పనులు, పన్ను వసూలు, జనన, మరణ ధృవపత్రాల జారీ.. ఇలా ఏ చిన్న పనిచేయాలన్నా గ్రామపంచాయతీలో కార్యదర్శుల పాత్ర కీలకం. ఇప్పటికే ఆయా గ్రామపంచాయతీలకు కంప్యూటర్, ఇంటర్నెట్ సౌకర్యాలను ప్రభుత్వం అందజేసింది. అందులో భాగంగానే అన్ని పారదర్శకంగా జరగడం కోసం డిజిటల్ కీ విధానాన్ని అమలు చేసింది. గతంలో జనన, మరణ ధృవపత్రాల కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరిగేవారు. కానీ అలాంటి ఇబ్బందులు లేకుండా ఇప్పుడు డిజిటల్ 'కీ' ద్వారా ఆ సేవలు అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

2 లో..

**పారదర్శకత కోసమే డిజిటల్ కీ అమలు**

**ప్రజలకు తప్పనున్న ఎదురుచూపులు**




## అంగట్లో గురుకులం సీటు

**మీడియేటర్‌లతో కుమ్మక్కై సీట్లను అమ్ముకుంటున్న వైనం**

**అడిగిన వారికి ప్రిన్స్‌పాల్ బెదిరింపుల పర్వం**

**అగమ్యగోచరంగా మెరిట్ విద్యార్థుల భవిష్యత్తు**

రామన్నపేట, ప్రభాతవార్త

"కంచే చేను మేస్తే" అన్న చందంగా ఇక్కడి గురుకుల పాఠశాలలో దొడ్డిదారిన సీట్లను అమ్ముకుంటున్న విషయం ఆలస్యంగా వెలుగుచూసింది. మండలంలోని జనంపల్లి గ్రామ పరిధిలోని సత్తెమ్మ-వెంకటరత్నం ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుండి ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం వరకు చదువుకునే వెసులుబాటు ఉంది. ఈ పాఠశాలలో సీటు పొందాలంటే

2లో...



## పాఠశాలల బలోపేతానికి కృషి

**: కలెక్టర్ హేమంత్ కేశవ్ పటేల్**

అర్వపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీ, ప్రాథమిక పాఠశాల, రామన్నగూడెం లోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మనబడి ప్రణాళిక కింద మంజూరైన అదనపు తరగతి గదుల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు మనబడి ద్వారా ప్రబుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం రానున్నదని అన్నారు నాణ్యత ప్రమాణాలను పాటించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలలో గతంలో నిర్మాణం జరిగిన మరుగుదిడ్ల నిర్మాణ పనులను వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు

2లో...



2 లో..

## కొండాపూర్ సర్పంచ్‌కు పెనాల్టీ

**- 'వార్త' కథనానికి స్పందన**

తుర్కపల్లి, ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ డొంకేన్ మల్లేష్ యాదవ్ తన సొంత అవసరాల కొరకు గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను వినియోగించుకున్నట్లు నిర్ధారణ కావడంతో రూ.2500 పెనాల్టీని



2లో...

## సమూలమైన మార్పులకు గురుకులాలు దోహదం

**: డిజిపి మహేందర్‌రెడ్డి**

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త

విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులకు గురుకుల పాఠశాలలు దోహదపడుతాయని డిజిపి మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం సర్వేల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రాచకొండ కమిషరేట్ ఆధ్వర్యంలో రాచకొండ సెక్యూరిటీ సహకారంతో గ్రామంలో కుట్టు శిక్షణ




పొందిన మహిళలకు మంగళవారం సర్టిఫికేట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో దివీస్, రాచకొండ సెక్యూరిటీ

## ధ్రువపత్రాల జారీలో డిజిటల్ 'కీ'లకం

(మొదటి పేజీ తరువాయి..)

జనన, మరణ ధృవపత్రాల జారీలో అవకతవకలకు చోటివ్వకూడదనే మంచి ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం 'డిజిటల్ కీ' విధానాన్ని అమలులోకి తీసుకురానుంది. మీ సేవ కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్న తరువాత డిజిటల్ కీ లాగిన్ ద్వారా పంచాయతీ కార్యదర్శులు చూస్తారు. దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి డిజిటల్ సంతకం చేస్తారు. దరఖాస్తును మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సంబంధిత ఆపరేటర్లు ఆన్‌లైన్‌లో ధృవపత్రాన్ని నిక్షిప్త పరుస్తారు. తదనంతరం దరఖాస్తుదారులు మీ సేవ కేంద్రాలలో ధృవపత్రం సులభంగా పొందవచ్చు.

ధృవపత్రాల జారీలో జాప్యం లేకుండా...

డిజిటల్ సంతకాల విధానంతో జనన, మరణ ధృవపత్రాల జారీలో అధికారుల జాప్యానికి ఇక తెరపడనుంది. పంచాయతీ కార్యదర్శులు జనన, మరణాలు తప్పనిసరిగా నిర్ణీత సమయంలో నమోదు చేయాల్సిందే. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత మాత్రమే కార్యదర్శి డిజిటల్ సంతకం చేయాల్సి ఉంటుంది. ధృవపత్రాల కోసం దరఖాస్తు చేసుకుని రోజుల తరబడి పంచాయతీ కార్యాలయం, అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉ ండదు. ధృవపత్రం సిద్ధమవ్వగానే దరఖాస్తులను పేర్కొన్న సెల్‌ఫోన్ నె ంబర్‌కు సంక్షిప్త సందేశం వస్తుంది. నేరుగా మీ సేవ కేంద్రాలకు వెళ్లి ధృవపత్రం తీసుకుంటే సరిపోతుంది. ఇప్పటి వరకు ఉన్న పాత విధానంలో రికార్డుల్లో రాసి దాని ప్రకారం చేతిరాతతో పత్రాలు ఇచ్చేవారు. ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధుల అండతో పలువురు అధికారులు ప్రలోభాలకు లొంగి జనన, మరణ ధృవపత్రాలతో జారీ చేసిన ఘటనలు ఉన్నాయి. ఇప్పుడు 'డిజిటల్ కీ' అమలు చేయడం ద్వారా ఇలాంటి అక్రమాలకు చెక్ పెట్టనున్నారు.

**సులభంగా ధృవపత్రాలు పొందవచ్చు: ఎం. కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు, చిట్యాల**



గత నెల రోజుల క్రితమే పంచాయతీ కార్యదర్శుల నుండి ఈ ముద్రను సేకరించారు. ఎప్పటి నుండి అమలు జరుగుతుందో సమాచారం లేదు. పాత పద్ధతిలో చేతి రాతతో ఇచ్చే పత్రాలలో తప్పులు దొర్లి ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు అలాంటివి లేకుండా మీ సేవ కేంద్రాలలో ఆన్‌లైన్ ద్వారా ధృవపత్రం సులభంగా పొందవచ్చు.

## విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులకు గురుకులాలు దోహదం



కౌన్సిల్స్ సహకారంతో పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడి భవనం, టాయిలెట్స్‌ను ఆయన స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, సిపి మహేష్ భగవత్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. పాఠశాల ఎన్‌సిసి విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాడు విద్యా రంగంలో సమూలమైన మార్పులు తీసుకురావడం కోసం స్వర్గీయ సిఎం పివి.నర్సింహారావు గురుకులాల ఏర్పాటుకు నాంది పలికారన్నారు. సర్వేల్‌లో భూదాత రావి నారాయణరెడ్డి 42 ఎకరాల భూమిని భూదానం చేయడంతో 1971లో సర్వేల్‌లో ఎపి.రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడం కోసం రాష్ట్రంలోని ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఈ పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచారన్నారు. నేడు సిఎం కేసిఆర్ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసిస్తూ ప్రతిభ కలిగిన విద్యార్థులు ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ సమ సమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. ఇటీవల గురుకుల పాఠశాలను సందర్శించిన సందర్భంలో ప్రభుత్వ పాఠశాలలో అంగన్‌వాడి భవనం, టాయిలెట్స్, మంచినీటి సౌకర్యం తదితర మౌళిక సదుపాయాలను తమ దృష్టికి తీసుకువచ్చారని, సమస్యల పరిష్కారం కోసం దివీస్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్‌ల సహకారంతో రాచకొండ కమిషనరేట్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను చేపట్టి తన పదవి కాలం ముగియకముందే సమస్యలను పరిష్కరించినందుకు దాతలను ఆయన అభినందించారు. అనంతరం కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 80 మంది మహిళలకు సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. కార్యక్రమంలో రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులు సతీష్, యాదాద్రి జోన్ డిసిపి కె.నారాయణరెడ్డి, ఎసిపి ఉదయ్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, ఎస్‌ఐ యుగేందర్, సర్పంచు కట్టెల భిక్షపతి తదితరులున్నారు.

## ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన



**ఆత్మకూర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:** మండలం కేంద్రంలో గల రైతు వేదికలో మంగళవారం ఉద్యాన, వ్యవసాయ శాఖలు సంయుక్తంగా ఆయిల్ పామ్‌సాగుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆత్మకూరు మండల ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బెల్లంకొండ శ్రీధర్ గౌడ్ హాజరైనారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ ఆయిల్ పామ్ తోటలను సాగు చేసుకోవలసిన ఆవశ్యకతను రైతులకు వివరించారు. ప్రతి నెల స్థిరమైన ఆదాయం ఇచ్చేది, కోతుల సమస్య లేని పంట, ఇతర వ్యవసాయ అనుబంధ రంగాలకు అనువైన దీర్ఘకాలిక పంట ఆయిల్ పాము అని తెలియజేశారు. నీటి వసతి ఉన్న రైతులు ముందుకు రావాలని సూచించారు, ఇప్పటివరకు ఆత్మకూరు మండలంలో 100 ఎకరాల వరకు ఆయిల్ పామ్ తోటలు నాటించడం జరిగిందని ఒక ఎకరం వరి సాగు చేసుకునే నీటితో రెండున్నర ఎకరాల వరకు బిందు సేద్యంతో ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవచ్చని తెలిపారు . ఆయిల్ ఫామ్‌ను ఒకసారి నాటుకుంటే 25 నుండి 30 సంవత్సరాల వరకు దిగుబడిస్తుంది. నాటిన నాలుగో సంవత్సరం తర్వాత పంటకోత మొదలై ప్రతి నెల పంట దిగుబడి వస్తుంది. ఒక ఎకరంలో సగటున ఎనిమిది నుంచి పది టన్నుల దిగుబడి వస్తుంది. మొదటి మూడు సంవత్సరాల వరకు వివిధ రకాల అంతర వంటలు సాగు చేసుకోవచ్చు. పత్తి, మిర్చి, కూరగాయలు, అరటి బొప్పాయి, పుచ్చ, కోకోవా వంటి పంటలను అంతర పంటలుగా సాగు చేసుకొని ఎప్పటిలాగే ఆదాయం తీసుకోవచ్చని తెలిపారు. నాలుగో సంవత్సరం నుండి పంట దిగుబడి మొదలై, ప్రతి నెల దిగుబడి వస్తుంది. పతంజలి కంపెనీ బై బ్యాక్ విధానంలో పంటను కొనుగోలు చేస్తుంది. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుండి రాయితీ కింద మొక్కలను మరియు బిందు సేద్య పరికరాలు అందించడం జరుగుతుంది. రూపాయలు 193 /- గల మొక్కకు, రైతు కేవలం 20 రూపాయలు మాత్రమే చెల్లించాలి. బిందు సేద్య పరికరాలు రాయితీ క్యాటగిరిని బట్టి 80 శాతం నుండి 100% వరకు రాయితీ కలదని తెలిపారు. నాలుగు సంవత్సరాల పాటు మొక్కలు పెంచుకున్నందుకుగాను యాజమాన్య చర్యలకింద ఎకరానికి 2100 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ఇవ్వబడును, అదేవిధంగా అంతర పంటలు సాగు చేసుకుంటే మరొక 2100 నాలుగు సంవత్సరాల పాటు ఇవ్వబడును. అంటే ఒక ఎకరానికి 4200 రూపాయల చొప్పున మొదటి 4 సంవత్సరాలు రైతు ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. ఆసక్తి కలిగిన రైతులు ఉద్యాన అధికారులు గానీ పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ ప్రతినిధులను గాని సంప్రదించాలని కోరారు. డిసెంబర్ నెలలో ఆయిల్ పామ్ సాగు పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మిర్యాల వెంకట్ రెడ్డి, సూర్యాపేట డివిజన్ ఉద్యాన అధికారి కన్న జగన్,ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి డి దివ్య, వ్యవసాయ విస్తరణ అధికారి బి శైలజ, పతంజలి కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్, రైతులు కొప్పుల శ్రీనివాసరెడ్డి సోమిరెడ్డి బిక్షం రెడ్డి, కసగాని లింగయ్య, బట్టిపల్లి రవి, హనుమయ్య, మల్లయ్య, కసగాని మల్సూర్, సోమిరెడ్డి లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంగట్లో గురుకులం సీటు

(మొదటి పేజీ తరువాయి..)

ఎంట్రెన్స్ పరీక్షరాసి దాంట్లో మెరిట్ ర్యాంకు సాధించాల్సి ఉంటుంది. కాగా వివిధ కారణాల చేత కొందరు సీట్లు పొందిన విద్యార్థినులు చదువు మధ్యలోనే ఆపేసి వెళ్ళిపోతున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. అయితే వెళ్ళి పోయిన విద్యార్థినుల సీట్లను ఖాళీగా ఉంచకుండా ఇక్కడి ప్రిన్స్‌పాల్ పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకుని సీట్లను భర్తీ చేస్తున్నట్లు తీవ్ర ఆరోపణలు వినబడుతున్నాయి. ఒక్కో సీటుకు 60,000 రూపాయలకు పైగా వసూలు చేస్తున్నట్లు, ఈ వ్యవహారంలో నడుమ నమ్మకమైన ఒక ఏజె ంటును సైతం ఏర్పాటు చేసుకుని ఈ తతంగాన్ని నడిపిస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయం గురించి సమాచారం అడుగడానికి ప్రభాతవార్త విలేకరి ఫోన్ చేయగా "ఏయ్ నా గురించి నీకు తెల్వదు నిన్ను రాత్రి పన్నెండు గంటలకు వచ్చి ఎత్తుకుని పోగలను ఏమనుకుంటున్నావో మంచిగుండదు మల్ల" అని బెదిరించడం గమనార్హం. సీట్ల వివరాలు సేకరించిన మేరకు 5వ తరగతి ఎ సెక్షన్‌లో 3 సీట్లు, 6వ తరగతి బి సెక్షన్‌లో 2 సీట్లు, 7వ తరగతి ఎ సెక్షన్‌లో 1, బి సెక్షన్‌లో 4 సీట్లు, 8వ తరగతి ఎ సెక్షన్‌లో 1 సీటు, బి సెక్షన్‌లో 3 సీట్లు అక్రమ మార్గంలో భర్తీ చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ సీట్ల భర్తీ ప్రక్రియ అంతా కమిటీ నిర్ణయం మేరకే జరిగినట్లు ప్రిన్స్‌పాల్ అడిగిన వారికి దురుసుగా సమాధానమిస్తున్నట్లు ఆ కమిటీ ఎవరు ఏర్పాటు చేసారో చెప్పాలని అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నాడని పలువురు తెలిపారు.

## పాఠశాలల బలోపేతానికి కృషి

(మొదటి పేజీ తరువాయి..)

సమయపాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. స్టోర్ రూమ్ లో ఉన్న బియ్యం, కూరగాయలను పరిశీలించారు. ఉపాధ్యాయులను విద్యార్థులను విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాజిరెడ్డిగూడెం మండల మన్నే రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్ ధావుల వీరప్రసాద్ యాదవ్, విజయ, శ్రీనివాస్ రెడ్డి, కొండయ్య, అశోక్, సందీప్ కుమార్, బాలు నాయక్, సర్పంచ్ భైరబోయిన సునీత రామలింగయ్య ,కట్టెల మల్లేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 16 నుంచి యాదాద్రిలో ధనుర్మాస ఉత్సవాలు

5:15 నిమిషాల వరకు ప్రధాన ఆలయం ముఖమంటపం ఉత్తర భాగాన గల హాలులో నిర్వహించనున్నట్లు వివరించారు. వచ్చే నెల జనవరి 14వ తేదీన రాత్రి 7 గంటలకు గోదాదేవి కళ్యాణం, 15వ తేదీ వడిబియ్యం కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

## కొండాపూర్ సర్పంచ్‌కు పెనాల్టీ

విధించినట్లు ఎంపీఓ శ్రీమాలినిమంగళవారం తెలిపారు. కొండాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను సిసి రోడ్ల నిర్మాణం కోసం వాడుకున్నారని కొండాపూర్‌లో నాణ్యత లేకుండా సిసి రోడ్లు నిర్మాణం చేస్తున్నారని వార్తాపత్రిక కథనంలో ప్రచురించడంతో ఇట్టి విషయం సర్పంచ్ గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను సీసీ రోడ్ల పనులకు వాడుతున్నట్లు ఈనెల 8న కొండాపూర్ గ్రామానికి వెళ్లి విచారణ జరిపి గ్రామస్తులతో ఇట్టి విషయంలో వారి వారి అభిప్రాయాలను సేకరించి తదుపరి వాస్తవాన్ని గుర్తించి సర్పంచ్ బాధ్యతలను విస్మరించినదుకు ఐదు రోజులు ట్రాక్టర్ వాడినందుకు రోజుకు రూ.500 చొప్పున రూ.2500 పెనాల్టీని విధిస్తున్నట్లు, ఇట్టి పెనాల్టీని మూడు రోజుల్లో చెల్లించి రసీదును కార్యాలయంలో సమర్పించాలని లేని పక్షంలో పై అధికారులకు తగు చర్య నిమిత్తం తెలియజేస్తామని తెలిపారు.

## విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలి

***బోనకల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త :*** విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. బోనకల్ రైతు వేదికలో మండల విద్యాధికారులు తొలి మెట్టు నోడల్ అధికారులు, ప్రధానోపాధ్యాయులతో మంగళవారం తొలిమెట్టు కార్యక్రమంపై కలెక్టర్ మధిర నియోజకవర్గ స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్ధ్యాలతో పాటు తరగతికి సంబంధించిన అభ్యాసన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని అన్నారు. ప్రాథమిక స్థాయి పిల్లలు, అక్షరాలను గుర్తించడం, పదాలు చదవడం, బేసిక్ మ్యాథ్స్‌పై పట్టు సాధించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక పిల్లవాడు చక్కగా చదువుకోవాలని, రాయాలని అదే విధంగా బేసిక్ మ్యాథ్స్ తెలిసేలా ఈ కార్యక్రమ కార్యచరణ చేయాలన్నారు. చదువులో వెనుకబడి ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రాథమిక అభ్యసన వైపు తీసుకువెళ్ళాలని కలెక్టర్ సూచించారు. స్వల్ప కాలిక లక్ష్యాలను ఏర్పరచుకొని గత నవంబర్ మాసం వరకు నిర్దేశించిన లక్ష్య సాధన, సాధనకు చేపట్టిన చర్యల గురించి ప్రధానోపాధ్యాయులు తదితర ఇన్‌పుట్‌లన్నీ ఉన్నట్లు ఫలితం రావాలని ఆయన అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)*



మోటార్ సైకిల్‌ను వెనుక నుండి వచ్చి లారీని ఢీకొట్టడంతో తీవ్రమైన గాయాల పాలై కానిస్టేబుల్ మృతి చెందిన ఘటన మంగళవారం నార్కట్‌పల్లి శివారులో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అన్నెపర్తిలోని 12వ పటాలానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ సిరికొండ రమేశ్ తండ్రి నర్సింహ్మ (29) కురుమర్తిలో నివాసముంటూ బెటాలియన్‌లో విధులు నిర్వహించేవాడు.సోమవారం రాత్రి తన మోటార్‌సైకిల్ పై కురుమర్తి నుండి 12వ బెటాలియన్‌కు డ్యూటీకి వెళ్తుండగా మార్గమధ్యలో సుమారు రాత్రి రెండు గంటల ప్రాంతంలో నార్కట్‌పల్లిలోని నల్లగొండ ఫ్లైఓవర్ దాటిన తర్వాత ముందు వెళ్తున్న గుర్తు తెలియని లారీని వెనుకనుండి ఢీకొనగా తను రోడ్డుపై ఎగిరి పడి తలకు బలమైన రక్తపు గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై రామకృష్ణ తెలిపారు.

## భీమాతో కార్యకర్తలకు భరోసా

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)*



టీఆర్ఎస్ పార్టీని నమ్ముకుని పార్టీ అభివృద్ధికి పాటుపడే కార్యకర్తలకు ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పెద్ద దిక్కుగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని, సభ్యత్వం సమయంలో ఆయన కల్పించిన భీమా సౌకర్యం కార్యకర్తల కుటుంబాలకు ధీమా అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య , జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిలు అన్నారు.మంగళవారం నార్కట్‌పల్లి మండలానికి చెందిన ఇటీవలి ప్రమాదాల బారిన పడి మరణించిన పల్లెపహాడ్ గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త ఆలకుంట్ల రాజుకు భీమా మొత్తం రూ.2,00,000/- భీమా చెక్కును వారు అందజేశారు.ప్రమాదవశాత్తు మృతి చెందిన వారి కుటుంబాలకు బాసటగా నిలవాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి భీమా సౌకర్యాన్ని కల్పించారని అన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)*



గోపలాయిపల్లి గ్రామంలో నూతనంగా రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు మంగళవారం నల్లగొండ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, నల్లగొండ గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డిలు శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ గోసుల భద్రాచలం, వార్డు సభ్యులు , నాయకులు మచ్చ ముత్యాలు, ఎంపిడిఓ యాదగిరి, పిఆర్ ఏఈ మోహన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అరుణ్ కుమార్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవా సమితి సహకారంతో అన్నదానం

*రాజాపేట డిసెంబర్ 13, (ప్రభాతవార్త):*

రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో అయ్యప్ప మాల ధరించిన స్వాములు 41 రోజులుగా దీక్ష చేసి మంగళవారం రోజున చల్లూరు గ్రామ శివాలయం వద్ద ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు ప్రజా సేవ సమితి సభ్యుల సహకారంతో స్వాములకు మరియు గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు చిదారపు వెంకటేశం, బింగి కరుణాకర్, మెండు సంతోష్ రెడ్డి గంగు భవనంద రెడ్డి, సిహెచ్ శేఖర్ కే అనంతరెడ్డి కొంగరి కరుణాకర్ భీమ గాని మధు మరియు ప్రజాసేవ సమితి సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

## బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు

### ముఖ్యఅతిథిగా శ్రీమతి జ్యోతి పద్మ

*సూర్యాపేట, డిసెంబర్ 13, (ప్రభాతవార్త):*

ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని, సూర్యాపేటలోని 35వ వార్డ్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ, బాల రక్ష భవన్ ఆధ్వర్యంలో వార్డ్ కౌన్సిలర్ అధ్యక్షతన బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. వార్డు స్థాయి బాలల పరిరక్షణ కమిటీలో వార్డ్ కౌన్సిలర్ మరియు వారి కమిటీ సభ్యులు అందరు కలిసి ఈ అంశాలు గురించి చర్చించడం జరిగింది. వార్డు స్థాయి బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటుదాని ఆవశ్యకత మరియు బాధ్యత, ఐసీపీఎస్ కార్యక్రమాలు, అనాధ బాలలు, బాలల సంక్షేమ కమిటీ, బాలల దత్తత విధానం, బాలల సమస్యలు, బాల కార్మికులు, రక్షణ చర్యలు, బాల్య వివాహాలు, అధికారుల బాధ్యతలు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, బాలలపై వేధింపులు మొదలైన బాలలకు సంబంధించిన అంశాలు మరియు బాలల చట్టాలు గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి జ్యోతి పద్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి జ్యోతి శ్రీవిద్య, శ్రీమతి పి నాగమణి ,- ధనమ్మ.. పొదుపు సంఘల సభ్యులు-ఎస్కే జరీనా, కే అయోధ్య, బాలల తల్లితండ్రులు - జి సరిత మధుమిత, ఆశా కార్యకర్తలు- ఎస్కే షమీం ,డి ధనమ్మ, ఏరియా పెద్దలు-టి ప్రసన్న కుమార్, నామ సీమోన్, డి దానియేలు, యువజన సంఘం సభ్యులు- ఎం వెంకట్, ముజీబ్ , పాఠశాల ఉపాధ్యాయులు - టీ ఉపేందర్ రావు, యు. శ్వేత, పి సువర్ణ, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు- యాతాకుల సునీల్, జీ రమేష్ , బంగారు పద్మ, రుద్రమదేవి, లోకేశ్వరి, బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్- వి.వి. శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)*



మండలంలోని గోపలాయిపల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి వారి ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా అర్చకుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.గ్రామ పురోహితులు గుండెపూడి జానకి రామశర్మ, ఉత్తరపల్లి నరస్వింహాచార్యులు, అర్చకులు అక్కెనపల్లి భీష్మాచారి, ప్రతిష్ఠాచార్యులు బేతోజు సత్యనారాయణ శాస్త్రిల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు.జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డిలు కార్యక్రమాలకు హాజరయి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమాలలో అర్చక బృందం శశిధర్ శర్మ, మణికంఠాచార్యులు, మోపూరి కిరణాచార్యులు, వెంకటాచారి, గ్రామ సర్పంచ్ గోసుల భద్రాచలం మణెమ్మ, ఆలయ చైర్మన్ నర్ర నర్సి రెడ్డి, గుత్తా కృష్ణారెడ్డి, దేశగాని నర్సింహ్మ, ఆంజనేయులు, భక్తులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)*



నార్కట్‌పల్లిలో గ్రామ దేవతల ఆలయాలను పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టిన గ్రామ దేవతల కమిటీ సభ్యులు పనులు ఆటంకాలు లేకుండా పూర్తి కావాలని నార్కట్‌పల్లి శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.దుబ్బాక రాంమల్లేష్, మిర్యాల రాములు, కొప్పు శ్రవణ్, దోసపాటి విష్ణుమూర్తి, పుల్లెంల లింగయ్య, ప్రజ్ఞాపురం పుల్లయ్య, జక్క రాములు, రాధారపు భిక్షపతి, మంద మారయ్య, భిక్షం, సామ కొండల్ రెడ్డి, ఆలయ చైర్మన్ బండారు శ్రీనివాసులు గీత దంపతులు తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారులకు అభినందనలు

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)*



నేషనల్ కబడ్డీ మీట్ భోపాల్ (మధ్యప్రదేశ్)లో తెలంగాణ టీం రెండవ స్థానంలో నిలిచి షీల్డ్ సాధించిన సందర్భంగా మండల నుండి తెలంగాణ జట్టులో ఆడిన క్రీడాకారులకు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అభినందించారు.మంగళవారం వారు ఆయనను ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకుని వారికి అందించిన సహకారానికి కృతజ్ఞతలు షీల్డ్‌ను అందజేశారు.ఆటలకు, క్రీడాకారుల ప్రోత్సా హానికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ఆయన అన్నారు, వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## యాదాద్రి ఆలయ 19 రోజుల హుండీ ఆదాయం రూ.1.83 కోట్లు

*యాదగిరిగుట్ట ,డిసెంబర్ 13, (ప్రభాతవార్త)*



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ ఆలయంలో భక్తుల నుండి కానుక రూపంలో వచ్చిన 19 రోజుల హుండీ ఆదాయాన్ని మంగళ వారం లెక్కించారు 1,83, 13,333 రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు వివరించారు.

## మండలం ఏర్పాటు అయ్యేవరకు దీక్ష కొనసాగింపు

*రాజపేట, డిసెంబర్ 13, (ప్రభాతవార్త)*



రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంత గ్రామల ప్రజల పరిపాలనసౌలభ్యంమేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతు 126 వ రోజు మంగళవారం చుట్టుఉన్నగ్రామప్రజల సమక్షన్ లో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్ష లో రఘునాథపురం ఎంపిటిసి బుడిగె రేణుక పెంటయ్య గౌడ్, చిన్నగౌరాయిపల్లి ఉపసర్పంచ్ గంజి పాండురంగం, మాజీ సర్పంచ్ గుర్రం సిద్దిరాములు, మాజీ ఎంపీటీసీ బల్లకొసల్య, కలకుంట్లకొమురయ్య, చల్లురు చిన్నపోచయ్య ,సామల భాస్కర్, ఏదునూరి ప్రభాకర్ లోక వెంకటేష్, బండారి రాజు గౌరాయపల్లివాసులు , చిట్టి మిల్ల శ్రీనివాస్, ఎస్ .కె.హుసేన్, ఉచెంతలనర్సింహ్మలు, బెల్లపాటినర్సి రెడ్డి, బెల్లపాటి పాపిరెడ్డి, కటకం గణేష్, ,గుజ్జ శ్రీను ,పాము సత్తయ్య, , ఆడెపు శ్రీశైలం, పొట్టిమర్రి వాసు, మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల (జె.ఎ.సి) అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే చిరుమర్తి

*నార్కట్‌పల్లి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)*



మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా గుజ్జ గ్రామ ఇంచార్జిగా వ్యవహరించిన నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఎన్నికల ప్రచార సమయంలో గుజ్జ గ్రామానికి చెందిన ఎంబిబిఎస్ విద్యార్థి ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఎంబిబిఎస్ చదవటానికి ఇబ్బందులు పడుతున్న విష యాన్ని తెలుసుకుని స్వం దించి ఆర్థికంగా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీ మేరకు ఎర్ర వరుణ్ తండ్రి వెంకన్నకు మంగళవారం తన నివాసంలో విద్యార్థికి రూ.50,000/- అందించడమే కాకుండా తన నాలుగు సంవత్సరాల కోర్సు పూర్తయ్యే వరకు ఫీజులు స్వయంగా చెల్లిస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎమ్మెల్యేకు వరుణ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా మహాపడి పూజా మహోత్సవం

**..... పాల్గొన్న వేముల వీరేశం**

*నకిరేకల్,13డిసెంబర్, ప్రభాతవార్త:*

ఫోటో: 3 ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న వేముల వీరేశంనకిరేకళ మున్సిపాలిటీ పరిధిలోని పన్నాల గూడెంలోగల దేవాలయంలో మాజిఎమ్మెల్యే వేముల వీరేశం ఘనంగా పడిపూజామహోత్సవం నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాలను గురుస్వామి జ్యోతి శాస్త్ర కుంభాభిషేక నిపుణులు వెంకటేశ్వరశర్మ గురుస్వామి ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు.ఉదయం స్వాముల వారిని పట్టణ పురవీధులగుండా భజనలతో మాలధారణ స్వాములు భక్తి భావనతో ఊరేగింపు నిర్వహించారు.అనంతరం స్వామివారికి అష్టోత్తరాలు,అభిషేకాలు , కలశాభిషేకాలతో పడిపూజ నిర్వహించారు. పూజనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు ఆరాల వెంకటేశ్వర్లు, విశాఖ స్వామి పి.శ్రీనివాసరావుస్వామి,శేషరాజుపల్లి వీరస్వామి,దయాకర్ స్వామి,గొర్రె మురళి స్వామి, అక్కినపల్లి సోమయ్య



స్వామి, బొడ్డు యాదగిరి స్వామి, సంజీవరెడ్డి స్వామి,వెంకట్‌రెడ్డి స్వామి, టిఆర్ఎస్‌నాయకులు బిసిఫైనాన్స్‌కార్పోరేషన్ మాజిచైర్మన్ పూజర్ల శంబయ్య, డిసిఎం ఎస్ చైర్మన్ ఒట్టే జానయ్య స్వామి, వివిద హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపతిల్రో అల్పాహార పంపిణి

**.... వైఆర్‌పి ఫౌండేషన్**

*నల్లగొండ టౌన్,13డిసెంబర్, ప్రభాతవార్త:*



వైఆర్‌పి ఫౌండేషన్ ఫౌండర్ ఎలిశాల రవిప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ పట్టణంలోని గొల్లగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు 400మంది రోగులకు, ఆసుపత్రి సిబ్బందికి అల్పాహారాన్ని ఫౌండేషన్ కన్వీనర్ యామా దయాకర్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో సతీష్, అశోక్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకన్న, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్‌లో నిధులు లేకుండా పనులకు తీర్మానాల

**పెన్షన్స్ సెంటర్ మార్చడంతో**

**ప్రజలకు ఇబ్బందులు**

**12వ వార్డులోని స్మశాన వాటిక**

**పనులు త్వరగా పూర్తి చేయించండి**

**మున్సిపల్ సమావేశంలో**

**బైఠాయించిన కౌన్సిలర్ మౌనిక**

**సమస్యలపై నిలదిత**

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 13, ప్రభాతవార్త*

యాదగిరి గుట్ట మంగళవారం జరిగిన మున్సిపల్ పాలకవర్గ సమావేశంలో నిధులు లేకుండా పనిలో తీర్మానం చేయడం నిరసిస్తూ 12 అవార్డు సిపిఐ మున్సిపల్ కౌన్సిలర్ బబ్బూరి మౌనిక శ్రీధర్ సమావేశంలో కింద కూర్చొని ప్ల కార్డు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిధులు తక్కువ ఉన్నప్పటికీ సుమారు రెండు కోట్ల 50 లక్షల



రూపాయలకు సంబంధించినటువంటి తీర్మానాలు నిధులు లేకుండా చేయడం సరైనది కాదని అన్నారు. యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయం వద్ద ఇచ్చే పెన్షన్ సెంటర్ ను గౌరవ కౌన్సిల్ సభ్యులకు తెలియజేయకుండానే మార్చడం వలన పెన్షన్ పొందే ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్షణమే గతం లాగానే పెన్షన్ సెంటర్ మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేయాలని లేకుంటే ప్రతి వార్డుకు ఒకరోజు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో తీర్మానం చేసినటువంటి పనులను పూర్తి చేయకుండా పెండింగ్లో ఉన్నాయని ముఖ్యంగా 12 వార్డులో ఉన్న గణేష్ నగర్ సంబంధించిన స్మశాన వాటిక పనులు పెండింగ్లో ఉన్నాయని ఈ పనులు చేయించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని తక్షణమే ఆ పనులను పూర్తి చేయించాలని కోరారు. దేవాలయ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల్లో స్థానిక నిరుద్యోగులకు కాకుండా ఇతర గ్రామాలకు ఇతర మండలాలకు చెందిన వారికి దేవాలయం ఉద్యోగులకు సంబంధించిన వ్యక్తులకు ఉద్యోగాలు కేటాయించడం వల్ల 7,6 నెలలుగా ఉచితంగా పనిచేసి నటువంటి నిరుద్యోగులకు నష్టం జరిగిందని ఈ విషయం పైన రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తామన్న గౌరవ ముఖ్యమంత్రి హామీని నెర వేర్చాలని కోరారు. మున్సిపల్ కి రావలసిన 30% గ్రాంట్ ఇవ్వకుండా దేవాలయం అధి కారులు నిర్లక్ష్యం చేస్తున్నారని తక్షణమే అనుమతి లేని నిర్మాణాల పైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## విజయసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మండల అధ్యక్షులు

*అడవిదేవులపల్లి,13డిసెంబర్,ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా ఇటీవల పదవీబాధ్యతలు చేపట్టిన మిర్యాలగూడ మాజి ఎమ్మెల్యే విజయసింహారెడ్డిని ఆయన నివాసంలో మంగళవారం అడవిదేవులపల్లి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కూరాకులచిన రామయ్య కలిసి పుష్పగుచ్చం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో చెన్నకేశవులు,గంగుల వెంకటేశ్వర్లు,శ్రీను,చిన్న,వెంకటేశ్వర్లు,తదితరులుపాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తి మృతి

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త*



మతిస్థిమితం లేని, మానసికంగా ఫిట్‌గా లేని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం నల్లగొండ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కేతేపల్లి మండల కేంద్రానికి చెందిన దూత ప్రవీణ్(21) మానసికంగా, ఫిట్స్‌తో భాదపడుతూ ఊర్లు తిరుగుతూ చుట్టుపక్కల భిక్షాటన చేస్తూ తిరుగుతుంటాడని, సోషల్ మీడియాలో వచ్చిన సమాచారం ఆధారంగా అతడి కుటుంబ సభ్యులు గుర్తించి పోలీస్ స్టేషన్‌కు వచ్చి ప్రవీణ్‌ను గుర్తు పట్టారన్నారు. అతని మరణంపై ఎలాంటి అనుమానం లేదని కుటుంబ సభ్యుల ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## 5వ రోజు కొనసాగిన దేహదారుఢ్య పరీక్షలు

**అర్హత సాధించిన 781 మంది అభ్యర్థులు**

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

పోలీస్ దేహదారుఢ్య పరీక్షలు జిల్లా కేంద్రంలో మంగళవారం ఐదవ రోజు కొనసాగాయి. 1200 మంది మహిళా అభ్యర్థులు పాల్గొనాల్సి ఉండగా 1118 మంది పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 781 మంది మహిళా అభ్యర్థులు అర్హత సాధించగా మిగతా వారంతా ఎక్కువగా లాంగ్ జంప్‌లోనే విఫలమవుతున్నారు. ఎక్కువ మంది మహిలా అభ్యర్థులు రన్నింగ్‌పై దృష్టిసారించి లాంగ్ జంప్‌లో సరిగా సాధన చేయకపోవడంతో ఉద్యోగ సాధనలో వెనుకబడిపోతున్నామని పలువురు మహిలా అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మహిళా అభ్యర్థులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. మరో రెండు రోజులు మహిళా అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు కొనసాగుతాయని జిల్లా పోలీస్ అధికారులు తెలిపారు.

## సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిగా కానుగు లింగస్వామి

*కనగల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త*



చిట్యాల పట్టణంలో ఈ నెల 11, 12 తేదీలలో నిర్వహించిన సిఐటియు జిల్లా మహాసభలలో సిఐటియు జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శిగా మండలానికి చెందిన కానుగు లింగస్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఆయన ఎన్నిక పట్ల పలువురు సిపిఎం, సిఐటియు జిల్లా, మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఈ నెల 17న మండల సర్వసభ్య సమావేశం

*నిడమనూరు, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

ఈ నెల 17న స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపిపి బొల్లం జయమ్మ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడివో ప్రమోద్‌కుమార్ తెలిపారు. సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు. గత మూడు నెలల కాలంలో చేపట్టిన పనులు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించి పలు తీర్మానాలు చేయనున న్నట్లు తెలిపారు.

## అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**

*దేవరకొండ, డిసెంబర్ 13, ప్రభాతవార్త:*



పట్టణంలో శ్రీ అయ్యప్ప ఆలయంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ మంగళవారం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ను సన్మానించారు, ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, జెడ్పిటిసి మార్పాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్ గౌడ్, రైతుబంధు అధ్యక్షులు శిరం దాస్ కృష్ణయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్ తదితరులు ఉన్నారు,

## బిఆర్ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవానికి వెళ్లిన నాయకులు

*నల్లగొండ టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త*



దేశ రాజధాని ఢిల్లీలో నేడు జరిగే భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు గాను నేడు జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, నల్లగొండ, తుంగతుర్తి ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిషోర్‌కుమార్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాజవర్ధన్‌రెడ్డిలు మంగళవారం శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి బయలుదేరి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

# వ్యకాస రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయండి

సూర్యాపేట, ప్రభాతవార్త:

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం .రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలో అత్యంత వైభవంగా ఖమ్మం పట్టణంలో ఈ నెల 29 ,30, 31 తేదీలలో జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభల సందర్భంగా 29వ తేదీన జరిగే బహిరంగ సభకుకేరళ ముఖ్యమంత్రి పినరై విజయాన్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ



మహాసభల్లో గత ఐదు సంవత్సరాలు నుండి ఈ రాష్ట్రంలో నిర్వహించిన కార్యకలాపాలను సమీక్షించి, భవిష్యత్ పోరాటాలను సమీక్షించుకొని కర్తవ్యాలు రూపొందించుకోవడం జరుగుతుందన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీకి నిధులు తగ్గించి . కూలీలనుపనులకు రాకుండాదూరం చేస్తుందని మండిపడ్డారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి హామీ కూలి రేటు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని ,పని దినాలు సంవత్సరానికి 200 రోజులు కల్పించాలని కోరారు. రానున్న మూడు సంవత్సరాల కాలంలో పోరాట లరూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 29 రోజు లక్షలాది మందితో జరిగే భారీ ప్రదర్శన బహిరంగ సభ కు సూర్యాపేట జిల్లా నుండి 5వేల మందిని సమీకరిస్తున్నామన్నారు. ఈ బహిరంగ సభకు ఉపాధి హామీ కూలీలు, వ్యవసాయ కూలీలు, సన్నా ,చిన్నకారు రైతులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం ,జిల్లా నాయకులు చిన్న పంగ నరసయ్య, వెలుగు మధు, చారి తదితరులు పాల్గొన్నారు.

## సంకినేని నివాసంలో అయ్యప్ప మహా పడిపూజ



సూర్యాపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త:

పట్టణంలో మాజీ శాసనసభ్యులు సంకినేని వెంకటేశ్వరరావు నివాసంలో మంగళవారం శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ ం మెలిశాంతి రవి( గురుస్వామి ) బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వాములు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని భక్తి కీర్తనలతో స్వామివారిని ఆరాధించారు. పడిపూజలో పాల్గొన్న స్వాములందరికీ పేరుపేరున సంకినేని కుటుంబ సభ్యులు సన్మానించారు. స్వామి వారి అనుగ్రహంతో సూర్యాపేట ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు , సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు సంకినేని తెలిపారు. కార్యక్రమంలో అన్ని మాలాధారణ స్వాములు,పట్టణ ప్రముఖులు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద విద్యార్థులకు రమేష్‌రెడ్డి పరామర్శ



సూర్యాపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త:

నిన్న సూర్యాపేట నుండి నల్గొండకు పరీక్షలు రాయడానికి వెళ్తున్న భవాని నర్సింగ్ ఇనిస్ట్యూట్ విద్యార్థులు సుమారు 30 మంది విద్యార్థులు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. సూర్యాపేట ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న వారిని మంగళవారం పరామర్శించి అక్కడ ఉన్న డ్యూటీ డాక్టర్లతో మాట్లాడి వారికి నాణ్యమైన వైద్యం అందించాలని కోరి విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకొని ప్రమాదానికి గురైన వారిలో ములుగు ,మంథని నియోజకవర్గాలకు సంబంధిత విద్యార్థులు ప్రమాదానికి గురైన వారు హాస్పటల్లో ఉండగా వెంటనే ఎమ్మెల్యే సీతక్కకి మరియు ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకి ఫోన్ చేసి విద్యార్థులతో మాట్లాడించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి.

## దిష్టిబొమ్మ దహనం

సూర్యాపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త:



భారతదేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్లమెంట్‌లో ప్రస్తావించే క్రమంలో పార్లమెంటు సభ్యులు పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి మాట్లాడే తెలం గాణ భాషను అవమానించే విధంగా మాట్లాడిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ మాటల్ని ఖండిస్తూ పట్టణం వాణిజ్య భవన్ సెంటర్లో నిర్మల సీతారామన్ దిష్టిబొమ్మను దహనం చేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

తిరుమలగిరి సాగర్, డిసెంబరు 13, ప్రభాతవార్త:



బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. మంగళవారం శ్రీరాంపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బాలల పరిరక్షణపై అమె అవగాహన కల్పించారు. బాలల హక్కుల కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పిల్లలపై జరుగుతున్న దాడులను, వెట్టిచాకిరి, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 14 సంవత్సరాలలోపు చిన్నారులను పనిలో పెట్టుకోవద్దని, ఎవరైనా పిల్లలను ఇబ్బందులకు గురి చేసినా, లైంగికదాడులకు పాల్పడినా బాలల పరిరక్షణ కమిటీ దృష్టికి తీసుక రావాలన్నారు. దీనికి సంబంధించిన చైల్డ్ లైన్ నెంబర్ 1098, పోలీస్ స్టేషన్ 100కు సమాచారం అందించాలని కోరారు. బాల్య వివాహాలను నిర్మూలించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నగేష్, శాగం ప్రనూష, తేలపోలు సంతోష, ప్రధానోపాధ్యాయులు శోభ, జ్యోతి ఉన్నారు.

## శంకర్‌నాయక్‌కు ఘన సన్మానం



తిరుమలగిరి సాగర్, డిసెంబరు 13, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్వర్యంలో రెండోసారిగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్‌ను యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ శాలువా కప్పి పూలమాలలతో మంగళవారం ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ ఒక గిరిజన నాయకుడిని గుర్తించి మరోసారి జిల్లా అధ్యక్షులుగా నియమించడం హర్షణీయమన్నారు. తన ఎన్నికకు సహకరించిన పీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి, మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి, పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకర్‌నాయక్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రమావత్ కృష్ణనాయక్, గౌరవ అధ్యక్షులు శాగం పెద్దిరెడ్డి, ఉపాధ్యక్షులు లాలునాయక్, బ్లాక్ నాయకులు బద్రినాయక్, శౌరీనాయక్, కొండల్, బాలునాయక్, బిక్కునాయక్, హచ్చు నాయక్, పాండు, రంగ, నాగేందర్‌నాయక్, రాజు, ముని, సర్దార్, రమేష్, మంగీలాల్, శంకర్, లిమా, మాత్రు, లక్ష్మణ్, సక్రు ఉన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు

ఆలేరు టౌన్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:

ప్రెస్ అకాడమీ చైర్మన్, అల్లం నారాయణ జన్మదినం సందర్భంగా



జిల్లా జర్నలిస్టులు ఐఅండ్‌పిఆర్ కార్యాలయంలో అల్లం నారాయణను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అనంతరం కేక్ కట్ చేసి, యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారీ ప్రసాదం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి జూకంటి అనిల్ అరె భానుప్రసాద్, గుండు మహేందర్ పాల్గొన్నారు.

## 19న జరిగే జిల్లా సదస్సు విజయవంతం చేయాలి

పెన్‌పహాడ్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:

ఈ నెల 19న జిల్లా కేంద్రంలోని సూర్యాపేట పబ్లిక్ క్లబ్‌లో జరిగే విద్యాసంక్షబో సదస్సును విజయవంతం చేయాలని ఆర్వీఎస్పీ జిల్లా అధ్యక్షులు చామకూరి మహేందర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అనాజీపురం మోడల్ స్కూల్ లోని ఆర్వీఎస్వీ రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ ఆధ్వర్యంలో విద్యారంగ సంక్షోభం జిల్లా సదస్సు కరపత్రం ఆవిష్కరించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత జెడ్పి పాఠశాలలు బలోపేతం చేయాలని పాఠశాలలు ప్రారంభమై ఆరు నెలలు పూర్తి అవుతున్న కనీసం పూర్తి స్థాయిలో పలు ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు లేని పరిస్థితి ఉన్నదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని విద్యార్థులు మేధావులు మరియు విద్యావంతులు విద్య సదస్సుకు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్వీఎస్పీ నాయకులు ఆల్దాస్ వినోద్ , బెల్లంకొండ నవీన్, బెల్లంకొండ సాయి , నూకల మహేష్ పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో గేదె మృతి

పెన్‌పహాడ్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:



విద్యుత్తు ఘతంతో గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆర్తి కేశవులు గేదెను రోజు లాగానే మేతకు విడిచిపెట్టడంతో గ్రామ శివారులో ఉన్న11 కెవి విద్యుత్ తీగ తెగిపడి ఉండటంతో తీగ గేదెకు తగిలి విద్యుత్ షాక్కు గురై అక్కడికక్కడే మృతి చెందింది సుమారు 60 వేల ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు తెలిపినారు.

## ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో పలు వాహనాలకు 15న వేలం

తుంగతుర్తి, డిసెంబర్ 13, ప్రభాతవార్త:

ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో వివిధ కేసులలో స్వాధీనం చేసుకున్న పలు వాహనాలను ఈ నెల 15వ తేదీన తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయక్ తెలిపారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ వేలం పాటలో షిఫ్ట్ కారు, టాటా ఇండికా కారు, టాటా బోల్ట్ కారు, ఒక ఆటోతో పాటు ఆరుకు పైగా హీరో హోండా బైక్‌లను వేలం వేయనున్నట్లు తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనే ఔత్సాహికులు అట్టి వాహనాలకు నిర్వహించిన ధరలో సగం ఎంట్రీ ఫీజుగా చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని కోరారు. వేలంపాటలో వాహనం రాని పక్షంలో చెల్లించిన ఎంట్రీ ఫీజును తిరిగి ఇవ్వనున్నట్లు తెలిపారు.

## మత్స్యకారుల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

నూతనకల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కార్మికుల సమగ్ర అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ ద్యేయమని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చూడి లింగారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాళ్ళసింగారంలో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంఘానికి ఉచితంగా పంపిణీ చేసే చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలోని రామసముద్రం చెరువులో సుమారు ఒకటిన్నర లక్షల చేప పిల్లలను పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ రాష్ట్రంలోనే కాక రానున్న రోజుల్లో దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం సేవలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తండు రేణుక శ్రీనివాస్ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తాడూరి సైదులు చిత్తలూరి నారాయణ టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ పనులను వేగవంతం చేయాలి

పెన్‌పహాడ్ డిసెంబర్ 13, ప్రభాతవార్త:



గ్రామాల్లో వన నర్సరీ పనులను వేగవంతం చేయాలని జిల్లా పరిషత్తు సిఇఓ సురేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దుబ్బతండా, ధర్మపురం గ్రామాల్లోని అభివృద్ధి పనులకు ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు వైకుంఠ దామం,సెగ్రిగేషన్ షేడ్ లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చే విదంగా అధికారులు సమర్థవంతంగా పని చెయ్యాలని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ధర్మపురం గ్రామ పంచాయితీ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో బాణాల శ్రీనివాసు, ఎంపీవో నరేష్,ఏపీవో రవి, ఇసి ఏకస్వామి,పంచాయితీ కార్యదర్శులు శివకుమార్,సతీష్,పిల్డ్ అసిస్టెంట్లు కవిత,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ సర్పంచుకు పెనాల్టీ



తుర్కపల్లి ప్రభాతవార్త:
తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ డొంకేన్ మల్లేష్ యాదవ్ తన సొంత అవసరాల కొరకు గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను వినియోగించుకున్నట్లు నిర్ధారణ కావడంతో రూ.2500 పెనాల్టీని విధించినట్లు ఎంపీఓ శ్రీమాలిని మంగళవారం తెలిపారు. కొండాపూర్ గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను సిసి రోడ్ల నిర్మాణం కోసం వాడుకున్నారని కొండాపూర్‌లో నాణ్యత లేకుండా సిసి రోడ్లు నిర్మాణం చేస్తున్నారని వార్తాపత్రిక కథనంలో ప్రచురించడంతో ఇట్టి విషయం సర్పంచ్ గ్రామపంచాయతీ ట్రాక్టర్‌ను సీసీ రోడ్ల పనులకు వాడుతున్నట్లు ఈనెల 8న కొండాపూర్ గ్రామానికి వెళ్లి విచారణ జరిపి గ్రామస్తులతో ఇట్టి విషయంలో వారి వారి అభిప్రాయాలను సేకరించి తదుపరి వాస్తవాన్ని గుర్తించి సర్పంచ్ బాధ్యతలను విస్మరించినందుకు ఐదు రోజులు ట్రాక్టర్ వాడినందుకు రోజుకు రూ.500 చొప్పున రూ.2500 పెనాల్టీని విధిస్తున్నట్లు, ఇట్టి పెనాల్టీని మూడు రోజుల్లో చెల్లించి రసీదును కార్యాలయంలో సమర్పించాలని లేని పక్షంలో పై అధికారులకు తగు చర్య నిమిత్తం తెలియజేస్తామని తెలిపారు.

## తెలంగాణ సంక్షేమ పథకాలను దేశవ్యాప్తం చేయడమే బిఆర్ఎస్ లక్ష్యం : ఎమ్మెల్యే

చౌటుప్పల్/సంస్థాన్‌నారాయణపురం ప్రభాతవార్త
పేద ప్రజల సంక్షేమమే సిఎం కేసిఆర్ లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్, నారాయణపురం మండలాల్లో కల్యాణ లక్ష్మీ, షాదీ ముబాకర్ పథకాల కింద మంజూరు అయిన లబ్దిదారులకు మంగళవారం దామెర శివారులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆర్డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డితో కలిసి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దేశ ప్రజలకు అందించేందుకు సిఎం కేసిఆర్ టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా మార్చాడన్నారు. అర్హులైన ప్రతి పేద వాడికి



కల్యాణ లక్ష్మీ, షాదీ ముబాకర్ పథకాలను వర్తింపజేసి ఆదుకుంటున్న మహోన్నత వ్యక్తం కేసిఆర్ అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద ప్రజలకు అండగా నిలుస్తున్నాడన్నారు. రైతులకు రైతు బంధు, బీమాతో పాటు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా, ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శంగా, పారదర్శకంగా అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను దేశ ప్రజలకు సైతం అందించేందుకు జాతీయ పార్టీగా మార్చి ముందుకు సాగుతున్నాడన్నారు. ప్రజల అండతో సిఎం కేసిఆర్ మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, అధికారులు, లబ్ధిదారులు తదితరులున్నారు.

# అయ్యప్ప దేవాలయంలో భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త
చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం చొల్లేటి పాండురంగాచారి-జానకీ, జమడగుంట్ల రవిశంకర్-శైలజల దంపతుల కుమారుడు కార్తిక్ జన్మదినం సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి గురుస్వామి, చింతల సాయిలు, తూర్పాటి శంకర్, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, ఉప్పు ఆంజనేయులు, జెల్లా మురళి, ఉష్కాగుల నాగరాజు, కంచరకుంట్ల వెంకట్‌రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బోరెం వెంకట్‌రెడ్డి, బోరెం రాజశేఖర్, గంట నాగరాజు, లోడె మల్లేశం, బొబ్బిళ్ల సామ్రాట్, బొడ్డు



రాజేందర్‌రెడ్డి, శ్రీశైలం, సుక్క సుదర్శన్, ఆలయ అర్చకులు ఓంకారశాస్త్రి తదితరులున్నారు.

**బాలాజీ రామకృష్ణ దేవాలయంలో..**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దేవాలయంలో మంగళవారం 32వ రోజు ఊడుగు రమేష్-జ్యోతి దంపతుల కుమారడు మనోజ్ జన్మదినం సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈశ్వర రాజు వెంకటేశ్వర్లు-ఉషారాణిల దంపతుల కుమారుడు సాకేత్‌రాజు శభరియాత్ర వెళ్తున్న సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు తోర్పునూరి నర్సింహా, చెవ్వగోని మహేష్, చెరుకు అశోక్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, సుంకరి జంగయ్య, జోర్న నాగేష్, దేశగోని రాజు, ఐతగోని శ్రీను, అల్లి కృష్ణ, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగూరి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరుకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, అనిల్, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్ తదితరులున్నారు.

# ఏకలవ్యుడిని అభినందించి సన్మానించిన ఎమ్మెల్యే

హుజూర్‌నగర్‌రూరల్ ప్రభాతవార్త
పార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి మంగళవారం జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తు విలువిద్యలో ప్రావీణ్యత చూపుతున్న పంగ సాయిగోపిని అభినందించి సన్మానించారు. మండలంలోని లింగగిరి గ్రామానికి చెందిన పంగ సాయిగోపి మొదటగా కబడ్డీ ఆటలో ప్రథమంగా వస్తుండగా తన మామ సూచనల మేరకు ఆర్చరీ విలువిద్యలో ప్రవేశించి అనతికాలంలోనే అద్భుతమైన, మెరుగైన ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో తన ప్రదర్శనలు ఇచ్చి బంగారు పతకాలను



గెలుచు కున్నారు. 2021లో ఇండోర్‌లో జరిగిన నేషనల్స్‌లో తెలంగాణ తరుపున ఆడి బంగారు పతకాన్ని సాధించి రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టాడు. 2022 డిసెంబర్ 23న పంజాబ్‌లో జరగనున్న జాతీయస్థాయి టోర్నమెంట్‌లో తెలంగాణ తరపున ఆడనున్నాడు. స్వశక్తితో విలువిద్యలో ప్రావీణ్యాన్ని కనబరిచి అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నాడు. భవిష్యత్‌లో కావలసిన సహాయాన్ని సాయిగోపికి అందిస్తానని, జరగబోయే జాతీయ టోర్నమెంట్‌లో బంగారు పతకాన్ని గెలుచుకొని తెలంగాణ రాష్ట్రం, హుజూర్‌నగర్ నియోజకవర్గం లింగగిరి గ్రామానికి పేరుప్రతిష్టలు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, ఎంపిటిసి విజయలక్ష్మి, మార్కెట్ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ గువ్వల వీరయ్య, కడియాల రమేష్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## చేనేత కార్మికుడి మృతి పట్ల దిగ్భ్రాంతి

చౌటుప్పల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త
చౌటుప్పల్ పట్టణానికి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు అప్పం నర్సింహా మృతి పట్ల చేనేత కార్మిక సంఘం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రెక్కాడితే కానీ డొక్కాడని చేనేత కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలన్నారు. సంతాపం తెలిపిన



వారిలో కార్మిక సంఘం అధ్యక్షులు గోశిక నరసింహులు, బోడ హరిక్రిష్ణ, సుంకి రవికుమార్, గుర్రం బాలరాజు, పాపని రామకృష్ణ, చిక్క శ్రీను, మహేశ్వరం నరేందర్ తదితరురులున్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన గిరిజన నాయకులు



మఠంపల్లి డిసెంబర్ 13 ప్రభాతవార్త
మఠంపల్లి మండలంలోని పలు గిరిజన తండాలకు హాబిటేషన్ రోడ్లకు నిధులు మంజూరు చేయించడం పట్ల మండలవ్యాప్తంగా ఉన్న గిరిజన నాయకులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే శానంపూడిసైదిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జడ్‌పిటిసి జగన్‌నాయక్, మాజీ ఎంపిపి ముడావత్ కొండానాయక్, ధరావత్ నవీన్‌నాయక్‌లు శాలువాలతో ఆయనను ఘనంగా సన్మానించి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంఅధికారంలో కి వచ్చిన తర్వాత గిరిజనుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, ఎన్నడు లేనివిధంగా ఎమ్మెల్యే సైదిరెడ్డి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులను చేయిస్తూ ప్రజల మన్ననలు పొందారన్నారు. ఈ కార్య క్రమంలో రమావత్ రవీందర్‌నాయక్, శ్రీనునాయక్, రామారావునాయక్, టీక్యానాయక్, మాళోతు భక్ష్యానాయక్, నాగునాయక్ పాల్గొనారు.

## బాబుకు క్రియేటివ్ ఆర్టిస్ట్ అవార్డ్



మఠంపల్లి డిసెంబర్ 13 ప్రభాతవార్త
మండలకేంద్రానికి చెందిన కొత్తపల్లి బాబు మండలంలోని పెదవీడు జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో పార్ట్ టైం ఆర్ట్ టీచర్‌గా పని చేస్తునారు. ఇటీవల క్రియేటివ్ ఆర్ట్స్ ఆకాడమీ ఆఫ్ ఫైన్ హార్ట్స్ వారిచే జాతీయ స్థాయిలో నిర్వహించబడిన ఆన్‌లైన్ చిత్రలేఖనం పోటీలలో ఈయనకు గ్రేట్ క్రియేటివ్ ఆర్టిస్ట్ అవార్డు లభించింది. మంగళవారం జడ్‌పిహెచ్ఎస్ పెదవీడు పాఠశాలలో సహ ఉపాధ్యాయులు, మఠంపల్లి ఎస్ఐ ఇరుగు రవి ఘనంగా సన్మానించి అభినందించారు. ఎస్ఐ మాట్లాడుతూ తమకు ఉన్న టాలెంట్‌ను ఉపయోగించి ఆ రంగంలో ముందుకు వెళితే ఖచ్చితంగా ఫలితాలు వస్తాయని బాబుకు అవార్డు రావడం సంతోషంగా ఉందని ఆయనఅన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కీత శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎస్.నాగమణి, కె.శ్రీలత, ఎస్‌డి.జలీల్, ఎం.ఇందిర, సిహెచ్.కాశీనాథ్, బి.శ్రీను, డి.ఆంజనేయులు, సిహెచ్.చంద్రశేఖర్, శ్రీను, బ్రహ్మారెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం



మట్టంపల్లి డిసెంబర్ 13 ప్రభాతవార్త
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగానిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మటపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హైనా దాడిలో దూడలు మృతి!

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 13 ప్రభాతవార్త
సంస్థాన్‌నారాయణపురం మండలం పుర్లకుంట గ్రామంలో తండ మల్లేశంకు చెందిన మేకపోతు, బర్రెదూడలను గుర్తు తెలియని హైనా జంతువు దాడి చేయడంతో అక్కడిక్కడే మృతి చెందాయి.

# చిరుమర్తిపై రవీందర్ ఫైర్

నకిరేకల్,13డిసెంబర్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ కార్యకర్తలను , నాయకులను ధళితబంధు,కాంట్రాక్టులు ఇప్పిస్తామని దగా చేస్తూ బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకుంటున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ విరుచుకుపడ్డారు.మంగళవారం నకిరేకల్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దైద రవీందర్ మాట్లాడుతూ ధళితబంధు,కాంట్రాక్టులు ఇప్పిస్తామనిఆర్థిక ఆశలు చూపి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బిఆర్ఎస్ పార్టీలో చేర్చుకోవడంసిగ్గుచేటని అన్నారు. ఎక్కువ సభ్యత్వాలు ఉన్న పార్టీగా చెప్పుకునే మీరు ఇతర పార్టీల వారిని ఎందుకుచేర్చుకుంటున్నారు, మీ సభ్యత్వాలు పేపర్లకే పమితమా..లేక మీ కార్యకర్తలమీద నమ్మకం లేకా..అని ప్రశ్నించారు. అభివృద్ధి చేసి ఓట్లు అడగాలి, కానీ మీరు చేసిన అభివృద్ధి ఏమిలేక, ఇతర పార్టీలను బలహీనపరచడానికి అవివేకంతో వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్పార్టీ సింహాన్ని స్ఫూర్తి గా తీసుకుని పనిచేస్తుందని అన్నారు. జనవరి నుంచి నియోజకవర్గవ్యాప్తంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటిస్తారని ,వారి నాయకత్వంలో నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉండి పార్టీని బలోపేతం చేస్తానిన అన్నారు. నకిరేకల్గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానని ధీమా వ్యక్తంచేశారు.ఇప్పటికైనా మీ దగాకోరు మాటలు మాని కార్యకర్తలను కాపాడుకో, అభివృద్ధిపై దృష్టి పెట్టు చేరికలపై కాదు అని రవీందర్ హితవు పలికారు.

# బహుజన రాజ్యాన్ని స్థాపిద్దాం

**.... బహుజన సేన**

చండూరుటౌన్,13డిసెంబర్, ప్రభాతవార్త:

దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లు తెలంగాణ రాష్ట్రంలో బలిసిన దొరలే భూమలు కొల్లగొట్టి రాజకీయ పదవులతో లక్షలలక్షల కోట్లకు పడగలలెత్తుతున్నారని, రాబోయేకాలంలో బహుజనుడే సిఎం కావాలని ,దోపిడీ పాలనను అరికట్టాలని బహుజన సేన కోరుకుంటోంది. బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం దక్కకుండా విద్య,వైద్యం ప్రైవేట్పరం చేస్తున్నారని అరోపించారు.బహుజనుల ఓట్లతో గెలిచిన నాయకులు వారినే దోచుకుంటూ, అన్యాయం చేస్తున్నారని ,అందరికి సమన్యాయం దక్కాలంటే జనాభా దమాషా ప్రకారం రాజకీయ వాటా కావాలని అన్నారు. తెలంగాణలో పోరాటం జరిగిందే భూముల కోసం. సర్దార్ సర్వాయి పాపన్న మహరాజ్ నుండి చాకలి ఐలమ్మ వరకు తెలంగాణలో దోపిడి,అన్యాయం ,అణచివేతకు వ్యతిరేకంగా పోరాడినవారే. సర్వ జనులు సంతోషంగా ఉండాలంటే దోపిడికి గురవుతున్న బిసి,ధళిత, బహుజనులు ఐక్యంగాఉండాలి, భూములు లేని బహుజనులందరికి భూములు పంచినప్పుడే నిజమబైనతెలంగాణ వచ్చినట్టు. ఇకనైనా 90శాతం ఉన్న బహుజనులు ఏకం అయ్యి సర్వాయి పాపన్న స్ఫూర్తితో బహుజన రాజ్యాన్ని స్థాపించి దోపిడి పాలనను అంతం చేసి , తెలంగాణ ప్రజల కష్టాలను అంతం చేయాలంటే బభుజనులంతా ఏకమై ఉక్కుపిడికిలి బిగించాలని బహుజన సేన నాయకులు అన్నారు.

# యాదయ్య సేవలు చిరస్మరణీయం

చిట్యాల,13డిసెంబర్, ప్రభాతవార్త:



శివన్న గూడెం మాజి సర్పంచ్ నాగిళ్ల యాదయ్య సేవలు చిరస్మరణీయం అని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. మండలంలోని శివన్నగూడెం గ్రామంలో యాదయ్య వర్ధంతిని పుర స్కరించుకుని మంగళవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం పార్టీకోసం పనిచేయడమే యాదయ్యకు నిజమైన నివాళులని పార్టీని , వివిద ప్రజా సంఘాల సభ్యత్వాలు పూర్తిచేసి ప్రజా సంఘాలను పునర్మిద్దామని అన్నారు. యాదయ్య ఆశయ సాధన కోసంనిరంతరం కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యురాలు జిట్ట సరోజ , మండల నాయకులు నారబోయిన శ్రీనివాసులు, బొబ్బిలి సుదాకర్ రెడ్డి, రుద్రారపు పెద్దులు, పాలమాకుల అర్జున్,ఐతరాజు నరసింహ, నాగిళ్ల సుగుణమ్మ, కిరణ్,వంగూరి మహేందర్, మైల భిక్షం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాకంపెనీ అనుమతులు రద్దు చేయాలి

**.... అఖిల పక్ష కమిటి**

చండూరు/గట్టుప్పల్,13డిసెంబర్, ప్రభాతవార్త:



గట్టుప్పల్లో నిర్మించ తలపెట్టిన కాంతి లేబరేటరీస్ ఫార్మా కంపెనీ అనుమతులువెంటనే రద్దు చేయాలని అఖిల పక్షం డిమాండ్ చేసింది. ఫార్మకంపెనీకి వ్యతిరేకంగాగట్టుప్పల్ రైతు వేదికలో మంగళవారం కర్నాటి మల్లేశం అద్యక్షతన సమావేశం జరిగింది. సమావేశానికి పర్యావరణ పరిరక్షణ నాయకులు పంతంగి లక్ష్మణ్రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే కాలుష్య కారక ఫార్మకంపెనీల ఏర్పాటును వ్యతిరేకించాలని అన్నారు. ఇప్పటికేచౌటుప్పల్, జి.పోతారం, జీడిమెట్ల తదితర ప్రాంతాలలో గాలి,నీరు భూమి కలుషితంఅయ్యాయని ఆవేధన వ్యక్తం చేశారు. కంపెనీకి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో తపతన మద్దతు పూర్తిగా ఉంటుందని లక్ష్మణ్ తెలిపారు.టిఆర్ఎస్ పార్టీ గట్టుప్పల్ మండల అధ్యక్షుడు ఇడం కైలాసం మాట్లాడుతూ తప్పుడు సమాచారంతో అనుమతులు తెచ్చుకున్న కాంతి ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిచ్చారు.గట్టుప్పల్, వెల్మకన్నె, పుట్టపాక, తేరటుపల్లి, కల్వకుంట్ల, చల్మెడ, కొండాపురం, వాయిళ్లపల్లి జనగాంచ ఆరె గూడెం, లచ్చమ్మగూడెం గ్రామాల ప్రజలు కాలుష్యంబారిన పడే ప్రమాదం ఉన్నందున ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోర నున్నట్లు ఆయన తెలిపారు.ఈ సందర్బంగా వివిద పార్టీల నాయులు మాట్లాడుతూ భవిష్యత్తులో జరిగే ఉద్యమానికి మద్దతుగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచలు ఇడం రోజా, సామల బాస్కర్, ఎంపిటిసిలు చావల మారయ్య, ఎఫ్ఎస్సిఎస్ డైరెక్టర్ అచ్చని శ్రీనివాస్, వివిద పార్టీల నాయకులు మాదగాని సత్తయ్య, భీమగాని మహేష్గౌడ్, సత్యం, మల్లేష్, యాదగిరిరెడ్డి, రాపోలు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి పంటల నమోదు కార్యక్రమం

**..... వ్యవసాయ అధికారి మల్లేష్**

చండూరుటౌన్,13డిసెంబర్, ప్రభాతవార్త:



మండలంలోని కొండాపురం గ్రామంలో యాసంగి పంటల నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల వ్యవసాయ అధికారి పి.మల్లేష్ వరి పంట, నర్సరీ,పుచ్చకాయ క్షేత్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాసంగి సీజన్లో ఏ పంటవేసినా వాటి వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులకు ఇచ్చి నమోదు చేయించుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన 20సర్వే నెంబర్లను పంటల నమోదు యాప్లో అప్లోడ్ చేశారు. వరిపంటలో కాండం తొలిచే పురుగు కనిపించినవెంటనే కార్బోఫ్యూరాన్ గుళికలు , లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ మందును పిచికారి చేయాలని రైతులకు సూచించారు. పిఎం కిసాన్ ఈ కెవైసి చేయించుకోని రైతులు తొందరగా చేయించుకోవాలని కోరారు. లేనిచో పిఎం కిసాన్ డబ్బులు రావని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి జైమానిక్, గ్రామ పంచాయితీ సిబ్బంది దాసు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను అరికట్టడం మనందరి బాధ్యత

**..... మున్సిపల్ చైర్మన్**



చిట్యాల,13డిసెంబర్, ప్రభాతవార్త:

బాల్యవివాహాలను అరికట్టడం మనందరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్రెడ్డి అన్నారు. మంగళవారం చిట్యాల మున్సిపాలిటీ లోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల పరిరక్షణ కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ బాల్యవివాహాన్ని ప్రతి తల్లిదండ్రి వ్యతిరేకించాలని , బాలలను పనిలోకి పంపించరాదని అన్నారు లింగనిర్ధారణ పరీక్షకేంద్రాలపై నిఘాపెట్టి ఆడపిల్లను పుట్టనివ్వాలని కోరారు. ఆడపిల్లపై లైగింకవ వేధింపులను అరికట్టాలని , అలాంటిచర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ ధర్మ, మునిస్పల్ కమీషనర్రామ్దుర్గారెడ్డి, ఏఎన్శ్రీం సరళ, బాదం భిక్షపతి, పందిరి గీత, గుండెబోయినసైదులు, కోనేటి కృష్ణ, సిలివేరు శేఖర్; రుద్రవరం యాదయ్య, పోషబోయిన సైదమ్మ, జిట్ట సరోజ, బుజ్జమ్మ, జ్యోతి ,కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రశేఖర్ గౌడ్కు డాక్టరేట్

నకిరేకల్,13డిసెంబర్, ప్రభాతవార్త:



నకిరేకల్ పట్టణానికి చెందిన కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షలైన కొండ జానయ్య కుమారుడు కొండ చంద్రశేఖర్ గౌడ్ డాక్టరేట్ పట్టా పొందారు. ఇండియన్ కౌన్సిల్ సోషల్ సైన్స్ రిసెర్చ్వారు నిర్వహించిన ఎంట్రెన్స్లో పోస్ట్ డాక్టరేట్ ఫెలోషిప్ కు ఎంపిక అయిన చంద్రశేఖర్ గతంలో యుజిసిలో పిహెచ్డి పూర్తిచేస ఉస్మానియా యూనివరి స్టీ నుండి డాక్టరేట్ తీసుకున్నారు.కాగా ఇటీవల ఇండియన్ కౌన్సిల్ సోషల్ సైన్స్ రిసెర్చ్వారు నిర్వహించిన ఎంట్రెన్స్లో పిడిఎఫ్కు ఎంపికై ఉస్మానియా యూనివర్సిటీలో చేయడానికి అర్హత సాధించినందుకుగాను చంద్రశేఖర్ గౌడ్ను ఓయు ప్రొఫెసర్లు బాలకిషన్, అక్తర్ అలీ, ఎంజి యూనివర్సిటీ వీసి ఓఎస్డి అలువాల రవి అభినందించారు.

# కారోబార్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా యజ్ఞనారాయణ

కొండమల్లేపల్లి,13డిసెంబర్, ప్రభాతవార్త:



సమావేశం కొత్తపేటలోని బాబు జగ్జీవన్రామ్ భవనంలో జరిగిన తెలంగాణ గ్రామ పంచాయితీ కారోబార్ ఉద్యోగుల సంఘం సమావేశానికి రాష్ట్రంలోని వివిద జిల్లాల నుండి కారోబార్స్ హాజరయ్యారు. సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.యజ్ఞనారాయణ ఎన్నికయ్యారు. రాష్ట్ర కార్యదర్శిగామెట్టు వెంకట్రెడ్డి ,పిల్లి యాదగిరి,ఉపాధ్యక్షులుగా సదానందం, సాదు శ్రీకాంత్, వడ్డెబోయిన వెంకటేశంను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా యజ్ఞనారాయణ మాట్లాడుతూ కారోబార్ సంక్షేమానికి అన్ని విధాల కృషి చేస్తామని తెలిపారు.

# తెలంగాణ ప్రజలకు నిర్మల సీతారామన్ క్షమాపణ చెప్పాలి

**..... యువజన కాంగ్రెస్ నాయకులు**

కొండమల్లేపల్లి,13డిసెంబర్, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రజలకు నిర్మల సీతారామన్ క్షమాపణ చెప్పాలని యువజన కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ పార్లమెంటులోటిపిసిసి అధ్యక్షులు రేవంత్రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని హిందీలో ప్రశ్నిస్తుండగా తెలంగాణ నుంచి వచ్చినవారకి స్పష్టమైన హిందీ రాదని అని అనడం,తెలుగు బిడ్డలను కేంద్ర ప్రభుత్వం అవమానించడమేనని, తెలంగాణ యాస, బాషలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నిర్మల సీతారామన్ వెంటనే తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంగ్యనాయక్, సేవనాయక్, మహేందర్, కార్తీక్, రవి, రాము, తదితరులు పాల్గొన్నారు.



# పేద ప్రజల చెంతకు కార్పోరేట్ వైద్యం

కోదాడ రూరల్, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)

అభాగ్యులకు అండగా ఆర్థిక భరోసాగా సీఎం సహాయనిధి ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 143 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ. 39,55,000 విలువ గల చెక్కులను ఆయన బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. సీఎం సహాయనిధి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు.



ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి ఆపద్బాంధునిగా ఆదుకుంటుందన్నారు. మానవతా దృక్పథంతో సీఎం కెసిఆర్ ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు కవితారెడ్డి, యాతాకుల జ్యోతి మధుబాబు, యలకా బిందు నరేందర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధు సూదన్, జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, కౌన్సిలర్లు పద్మజ, అపర్ణ వెంకట్, కందుల చంద్రశేఖర్, షేక్ మదార్, మామిడి రామారావు, అనంతారపు బ్రహ్మం, చందర్‌రావు, షఫీ, చింతల నాగేశ్వరరావు, గుండెల సూర్యనారాయణ యాదవ్, మేదర లలిత, చందు నాగేశ్వరరావు, రోజా రమణి, కొండా సైదయ్య, గింజుపల్లి రమేష్, కాసాని శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఓపిఎస్ పునరుద్ధరణ ప్రతిపాదన లేదనడం హాస్యాస్పదం

## కేంద్రంపై సిపిఎస్ ఉద్యోగుల ఆగ్రహం

అనంతగిరి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)

నేషనల్ పెన్షన్ సిస్టమ్‌ను ఉపసంహరించుకుని ఉద్యోగాలకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే ప్రతిపాదనేది కేంద్రం వద్ద లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని టిఎస్ సిపిఎస్‌ఈయు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బడుగుల సైదులు మంగళవారం పత్రికా విలేకరులతో అన్నారు. ఓపిఎస్ పునరుద్ధరణ అంశం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందా అని హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఓవైసీ సోమవారం లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు అలాంటి ప్రతిపాదన ఏదీ లేదని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ భగవత్ కరద్ సమాధానమిచ్చారన్నారు. దేశంలో 80 లక్షల మంది సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులను కించపరుసూ అవమానించడమేనన్నారు. పెన్షన్‌కు భద్రత, భరోసా కల్పించని సిపిఎస్ విధానాన్ని రద్దు చేయకపోవడం తమను ఆవేదనకు గురి చేస్తుందని, అలాంటి ప్రతిపాదన తమ దగ్గర లేదని కేంద్రం ప్రకటించడం పట్ల సిపిఎస్ ఉద్యోగులు కేంద్రంపై ఆగ్రహంగా ఉన్నారని ఆవేదనను వ్యక్తం ఓపిఎస్ పునరుద్ధరణకు కోసం డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, పంజాబ్ రాష్ట్రాలు ఓపిఎస్‌ను పునరుద్ధరించాయని తెలిపారు. ఓపిఎస్‌ను పునరుద్ధరించిన రాష్ట్రాలకు ఎన్‌పిఎస్ ట్రస్టులో జమ చేసిన సిపిఎస్ ఉద్యోగుల తాలూకు కాంట్రిబ్యూషన్ సొమ్మును తిరిగి ఇస్తారా లేదా అని ఓవైసి అడగగా అలాంటి నిబంధన పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం 2013లో లేదని మంత్రి సమాధాన మిచ్చారని, నిబంధనలను 2015లో కూడా పొందుపర్చలేదని వీటిని కాలా నుగుణంగా సవరించినట్లు ఆయన తెలిపారు. అన్ని రాష్ట్రాల్లో సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సంక్షేమ పథకాల్లో క్రైస్తవులకు అధిక ప్రాధాన్యత

మునగాల, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)

ఏసుక్రీస్తు దీవెనలతో అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో చర్చిలో పేద క్రైస్తవులందరికీ దుస్తులు పంపిణీ చేసిన అనంతరం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాల కతీతంగా సోదరభావంతో ప్రజలందరూ మెలగాలని ఆయన ఆకాంక్షించారు. క్రైస్తవుల సంక్షేమానికి టిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సంక్షేమ పథకాలన్నింటిలో క్రైస్తవులకు ప్రాధాన్యమిస్తామన్నారు. అన్ని పండుగల్లో ప్రభుత్వం భాగస్వామ్యం



ఉంటుందని ఆయన తెలిపారు. ఏసుప్రభు దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన కోరారు. డిసెంబర్ క్రైస్తవులకు ఆధ్యాత్మికంగా ఆరాధ్య మాసమన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకుని క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాలతో నిర్వహించుకోవాలన్నారు. ఏసుప్రభు అనుగ్రహంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బిందు నరేందర్‌రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు నల్లపాటి శ్రీనివాసరావు, తహసీల్దార్ కృష్ణ, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఎంపిటిసి గురూజ, పాస్టర్లు యేసయ్య, శ్రవణ్‌కుమార్, సుదర్శన్, సామేల్, అబ్రహాం, వసంత కుమార్, మనోజ్‌కుమార్, మాజీ జడ్పీటీసి కోల ఉపేందర్, టిఆర్ఎస్ నాయకులు ఉప్పుల యుగంధర్‌రెడ్డి, గన్నా నరసింహారావు, రామకృష్ణ, నరసింహారావు, గౌని శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, టిఆర్ఎస్ నాయకులు,

## నియోజకవర్గ అభివృద్దే ధ్యేయం

నడిగూడెం, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)



కోదాడ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికై నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నడిగూడెం మండల టిఆర్ఎస్ నాయకులు మంగళవారం ఆయనను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని అర్హులందరికీ చేరుతున్నట్లు పేర్కొన్నారు. అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ రాజకీయంగా మరిన్ని పదవులను అధిరోహించాలని మండల నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవబత్తిని వెంకటనర్సయ్య, గార్లపాటి శ్రీనివాస్‌రెడ్డి, అనంతుల ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, ఈదయ్య, నాగేందర్, వెంకటరెడ్డి, పిచ్చయ్య, గోవింద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నామినీకి భీమా చెక్కు పంపిణీ

కోదాడ టౌన్, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)

పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు చందా వెంకట అప్పారావు ఈ ఏడాది మే నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుడు కోదాడ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో ఐఒబి సురక్ష యూనివర్సల్ శాంపో(రూ. 354) ప్రమాద భీమా పాలసీ కలిగి ఉన్నాడు. మృతుడికి మంజూరైన కుటుంబ సభ్యులు, నామినీకి భీమా కింద రూ. 10 లక్షల భీమా చెక్కును బ్రాంచి మేనేజర్ తులసి నాయక్, కంపెనీ ప్రతినిధి రాజ్‌కుమార్‌లు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కవిత, ప్రవీణ్‌బాబు, తనుశ్రీ, యోగానందం, బాలాజీ, చందా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ ప్రవేశాల ఆన్‌లైన్ గడువు తేదీని పొడిగించాలి

పాలకవీడు, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఆన్‌లైన్ గడువు తేదీని పొడిగించాలని ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు మీసాల ఉపేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2022-23 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం ప్రవేశాల ఆన్‌లైన్ గడువు తేదీని నవంబర్ 30తో ముగిసినందున రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది నిరుపేద విద్యార్థులు వివిధ రకాల వ్యక్తిగత, సాంకేతిక కారణాలతో ఆన్‌లైన్ ప్రవేశాలు పొందనందున వారు వార్షిక పరీక్ష రుసుము చెల్లించడానికి అవకాశం లేక విద్యా సంవత్సరం నష్టపోతామని తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి, ఇంటర్మీడియెట్ బోర్డు సెక్రటరీలు వారి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టు కుని వారు విద్యా సంవత్సరం నష్టపోకుండా అడ్మిషన్ అవకాశం, వార్షిక పరీక్ష రుసుము చెల్లింపు అవకాశం కల్పించి వారికి న్యాయం చేయాలని కోరారు.

## నామినీకి భీమా చెక్కు పంపిణీ

కోదాడ టౌన్, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)

పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు చందా వెంకట అప్పారావు ఈ ఏడాది మే నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతుడు కోదాడ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో ఐఒబి సురక్ష యూనివర్సల్ శాంపో(రూ. 354) ప్రమాద భీమా పాలసీ కలిగి ఉన్నాడు. మృతుడికి మంజూరైన కుటుంబ సభ్యులు, నామినీకి భీమా కింద రూ. 10 లక్షల భీమా చెక్కును బ్రాంచి మేనేజర్ తులసి నాయక్, కంపెనీ ప్రతినిధి రాజ్ కుమార్‌లు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కవిత, ప్రవీణ్‌బాబు, తనుశ్రీ, యోగానందం, బాలాజీ, చందా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా అనాధాశ్రమంలో అన్నదానం

మునగాల, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)



మండలంలోని ముకుందాపురం గ్రామ శివారులో గల ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కోదాడ పట్టణానికి చెందిన మార్తి మణిందర్, అనూష దంపతుల కుమారుడు నిహాన్ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం ఆశ్రమంలో వృద్ధులు, అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు చీరలు, పంచెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ పుట్టిన రోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేసి దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు వృద్ధులు, అనాథలకు చేయూతనందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు మార్తి రవి, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, పాషా, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

కోదాడ టౌన్, డిసెంబర్ 13 (ప్రభాతవార్త)



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారు జాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకు పూజ, పుష్పాలంకరణ వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 570 మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, అన్నదాతలు ఎన్‌వి చారి, లక్ష్మి, కక్కిరేణి నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, వంశీకృష్ణ, అప్పారావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

## ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ, డిసెంబర్ 13, ప్రభాతవార్త: దేవరకొండ మునిసిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు, మంగళవారం పట్టణంలోని 20వ వార్డులో రూ.30 లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు, దేవరకొండ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి నా సాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు, పట్టణాల రూపురేఖలను మార్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు, పట్టణ ప్రగతిలో భాగంగా అన్ని వార్డుల్లో సమస్యలను గుర్తించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు, మౌలిక వసతులను మెరుగుపరచడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించాలని దృఢ సంకల్పంతో పట్టణ ప్రగతి ,హరితహారం కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు, ముఖ్యమంత్రి కెసిఆర్ పట్టణాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు, పారిశుద్ధ్య నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, వైస్ చైర్మన్ రహత్ అలీ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పున్న వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, కమిషనర్ వెంకటయ్య, స్థానిక కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి శ్రీశైలం, బొడ్డుపల్లి కృష్ణ, ఏఈ రాజు తదితరులున్నారు,

# యాదగిరిగుట్ట తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలంటూ ధర్నా

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 13, ప్రభాతవార్త*



యాదగిరిగుట్ట తహశీల్దార్‌ను సస్పెండ్ చేయాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ముందు ప్రధాన రహదారిపై మంగళవారం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో ధర్నా చేపట్టారు యాదగిరిగుట్ట తహసీల్దార్ అధికార పార్టీకి కొమ్ముకాస్తూ మండలంలోని వంగపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళా సర్పంచ్ లను ఎంపిటీసీలను అవమాన పరుస్తున్నాడని ఆరోపించారు. తహసీల్దార్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ప్రోటోకాల్ పాటించని స్థానిక ఎమ్మార్వో ఆలేరు స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత యాదగిరిగుట్ట వంగపల్లి గ్రామంలో ఒక బీసీ మహిళ సర్పంచ్‌ను అవమాన పరిచారని ఎమ్మార్వో, ఎమ్మెల్యే గొంగిడి సునీత ప్రోటోకాల్ ప్రకారం వంగపల్లి గ్రామ సర్పంచ్ సర్పంచ్ కవిత పిలవకుండా కళ్యాణ చెక్కులు పంచిన ఎమ్మార్వో ఎమ్మెల్యే గొంగిడి సునీత అని వారు ఆరోపించారు. పలుపర్యాలు గ్రామ సర్పంచ్ ని పిలవకుండా, ఇదే తంతుగా వ్యవరిస్తున్నారని, ప్రోటోకాల్ పాటించని ఎమ్మార్వోను సస్పెండ్ చేయాలని కోరారు. కాంగ్రెస్ సర్పంచ్ అయినప్పటికీ తాము గ్రామంలో, తమ సొంత నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ప్రజలకు కూడా తెలుసని పట్టణ రహదారిపై సుమారు అర గంటపాటు బైఠాయించి నిరసన తెలియజేశారు.

# కైలాస పురం రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

*యాదగిరిగుట్ట ,డిసెంబర్ 13, ప్రభాతవార్త*



యాదాద్రి బువనగిరి జిల్లా కాచారం( కైలాసపురం) లో శ్రీ శుభ కృత నామ సంవత్సరం మార్గశిర మాసం మంగళవారం శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు అధ్యాత్మిక ధార్మిక జాతీయ ప్రబోధకులు వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రముఖ హరిద్వార్ బ్రహ్మ సరోవర్ నది జలాలతో పార్వతీ పరమేశ్వర, రేణుక మాత జమదగ్నిని విగ్రహాలకు ప్రత్యేక అభిషేక కార్యక్రమం నిర్వహించి, ప్రసాద పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి బువనగిరి జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ అడ్డెపు బాల స్వామి పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వంగపల్లి అంజయ్య స్వామి మా యాదాద్రి జిల్లాలో ఉండటం జిల్లాకె గర్వకారణం అని ఇటీవల కేపీ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం లభించడం, భక్తి అవార్డ్ దక్కడం అభినందనీయం అని అతను 30 సంవత్సరాల నుంచి భక్తి కార్యక్రమాలు చేయడం వలన ఈ ప్రాంతంలోని భక్తులందరూ మన్నేలు పొందడం జరిగింది. అనంతరం నేడు ఆలయంలో ఐవిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్ వివాహ సందర్భందంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఆలయంలో అన్నదాన కార్యక్రమం అర్చక స్వామి వంగపల్లి అంజయ్య స్వామి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బచ్చు గణేష్, బైరీ ప్రభాకర్ అలైక్య, బుస్సా నాగభూషణం నవీన్ కళా, పోలిశెట్టి భవాని అభిషేక్, కొంగార కలాన్ గౌడ్ సంఘ సభ్యులు నిలా వెంకటేష్ గౌడ్, శిగ నిత్య మనోరంజన్ గౌడ్, లక్షిత రఘురాంజన్ గౌడ్, తుక్కుగూడ గౌడ సంఘం సభ్యులు కళ్లెం లావణ్య అంజయ్య గౌడ్, రేణుక ఎల్లమ్మ దేవస్థానం బాలాజీ నగర్ చైర్మన్ జి. చంద్రయ్య, జి. నరేష్ రూపదేవి తదితరులు పాలొగొన్నారు.

# మంత్రి నిర్మల సీతారామన్ క్షమాపణ చెప్పాలి

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య డిమాండ్

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 13, ప్రభాతవార్త:*

పార్లమెంట్ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చేసిన వాఖ్యలు వెంటనే వెన్నక్కి తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల అయిలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీర్ల అయిలయ్య మాట్లాడుతు. పార్లమెంట్ సమావేశాల్లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, తెలంగాణ ఎంపీల పై చేసిన వ్యాఖ్యలన తీవ్రంగా ఖ0డిస్తున్నామని తెలిపారు. ఒక తోటి ఎంపీ మాటలు వక్రీకరిచటం చాలా బాధాకరమని అన్నారు.మతాల మధ్య,కులాల మధ్య ,చిచ్చు పెట్టి మిగతా వారిని వక్రీకరిచటం తీవ్రంగా ఖండిస్తూన్నమని తెలిపారు.తోటి ఎంపీ అనే గౌరవం లేకుండా మీ తెలంగాణ వాళ్లకు హిందీ రాదు అని,తెలంగాణ వారిని బయట నిలపెట్టమని చెప్పడం తెలంగాణ ను హేళన చేసినట్టు ఉందని తెలిపారు. భారతదేశం మొత్తంలో తెలుగు భాషకు ఒక గౌరవం ఉందని అలాంటి భాషను తెలంగాణ రాష్టాన్ని మంత్రి నిర్మల సీతారామన్ హేళన చేసినట్టు స్పష్టమైందని తెలిపారు. పార్లమెంట్ సమావేశంలో హేళన చేసే మాటలను వెనక్కి తీసుకొని తోటి ఎంపీలకు, తెలంగాణ ప్రజలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.



# బాలికలపై వివక్షత చూపరాదు

## ప్రొఫెషనల్ ఎస్పై రమణ

*నూతనకల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:*



నేటి సమాజంలో బాలురు కన్నా బాలికలు అన్ని రంగాలలో విజయం సాధిస్తున్నారని బాలికలపై ఎలాంటి వివక్షత చూపరాదని ప్రొఫెషనల్ ఎస్సై రమణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో మాట్లాడుతూ కుటుంబంలో ఆడ మగ అనే తారతమ్యం లేకుండా ఇద్దరినీ సమానంగా విద్యను అభ్యసింప చేసి సమాన అవకాశాలు ఇవ్వాలని వారన్నారు. వివక్షత చూపుతూ బాల్యవివాహాలను ప్రోత్స హించరాదని సూచించారు. సమాజంలో నేరగాండ్లు చేస్తున్న మోసాలకు పేస్ బుక్ ద్వారా అపరిచితమైన వ్యక్తులకు ఆకర్షితులై బాలికలు మోస పోవద్దని సూచించారు. అనంతరం ప్రధాన రహదారిపై ఆటో డ్రైవర్లను రోడ్డు నియమ నిబంధనలు తెలియజేసి పదాలు ప్రమాదాలకు గురి కాకుండా తగిన జాగ్రత్తలు సూచనలు చేశారు కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

## ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



*దేవరకొండ, డిసెంబర్ 13, ప్రభాతవార్త:*

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు, మంగళవారం దేవరకొండ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామానికి చెందిన 50 మంది ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి వారిని ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి, శిరందాస్ కృష్ణయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దసురు నాయక్, యుగంధర్ రెడ్డి, దింతం శేఖర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, ఉజ్జిని విద్యాసాగర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, బొడ్డుపల్లి కృష్ణ, ఇద్దయ్య, రామకృష్ణ , శ్రీను , శంకర్ తదితరులు ఉన్నారు,

# చల్లూరులో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ప్రజా సేవా సమితి

*రాజపేట, డిసెంబర్ 13, ప్రభాతవార్త*



చల్లూరు గ్రామంలో ఇటీవల కడవెరుగు రామదాసు మృతి చెందగా ఆ కుటుంబాన్ని మంగళవారం ప్రజా సేవా సమితి సభ్యులు పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపి 50 కేజీల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ మాటూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రామదాసు చనిపోవడం చాలా బాధాకరం వారికి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పోతరాజు శేఖర్ మాటూరి బాలరాజు గౌడ్ బైకనీ బీరప్ప, దిడ్డిగా రమేష్ కొన్ని నర్సిరెడ్డి కొన్నే నర్సిరెడ్డి, మీసా శ్రీనివాస్, తిరుమల నరసింహ, దిడ్డి సత్యము, గణపురం శ్రీకాంత్ వడి కరుణాకర్, ఎండీ హుస్సేన్ ఎండీ మీరా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రఘువీర్‌రెడ్డిని కలిసిన అనుముల మండల కాంగ్రెస్ నాయకులు



*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 13:*
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నూతన రపధాన కార్యదర్శిగా కుందూరు రఘువీర్‌రెడ్డి నియామకం కావడంతో అనుముల మండల కాంగ్రెస్ నాయకులు మంగళవారం మాజీ సీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి స్వగృహంలో కలిశారు. ఈసందర్భంగా రఘువీర్‌రెడ్డికి బోకేను అందజేసి శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపి ఇంకా భవిష్యత్‌లో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరారు. కార్యక్రమంలో అనుముల మండల కాంగ్రెస్ అద్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, అనుముల మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, కుందూరు రాజేందర్‌రెడ్డి, నెర్మటి వెంకట్‌రెడ్డి, మజహార్ మెయినుద్దీన్, పిల్లి అంజనేయులు, గడ్డం రమణయ్యాయ, గుర్రం అమరేందర్‌రెడ్డి, నకిరేకంటి సైదులు, సాజిద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను సిపిఐ ఎండగడుతుంది

*హుజూర్‌నగర్ డిసెంబర్ 13 ప్రభాతవార్త*
ప్రజావ్యతిరేక విధానాలను సిపిఐ పార్టీ ఎండగడుతుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చ ంద్రశేఖర్ అన్నా రు. మంగళవారం సిపిఐ సభ్యత్వ నమోదు పునరుద్ధరణలో భాగంగా పార్టీ సీనియర్ నాయకులు కలువకొలను ప్రసాద్‌కు పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసా ్వమ్య ప్రజాస్వామ్య పెట్టు బడిదారీ వ ్యవస్థకు వ్యతిరేకంగా అనేక త్యాగాలు పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐది అన్నారు. దున్నేవాడికే భూమిపై హక్కు కల్పించాలని దేశవ్యాప్తంగా అనేక భూ పోరాటాలు చేసి పేదలకు పంచిన ఘనత సిపిఐకి దకి ్కందన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసే సిపిఐ పార్టీ 98వ వ్యవస్థాపక దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్య క్రమంలో మామిడి వెంకటేశ్వర్లు, యల్లావుల రాములు, కంబాలశ్రీని వాస్, గుండు వెంకటేశ్వర్లు, యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, జక్కుల రమేష్, వెంకన్న,శ్రీనివాస్, పద్మ పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి పోటీలలో రాణించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 13 ప్రభాతవార్త*
రాష్ట్ర స్ా ్థయి కబడ్డీ పోటీలలో రాణించి జిల్లాకు మంచిపేరు తీసుకు రావాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని వాసవిభవన్‌లో గత 10 రోజులుగా కబడ్డీ సాధన చేస్తున్న క్రీడాకారులను ఆయన కలిసి మాట్లాడారు. జాతీయ పోటీలకు ఆతిధ్యం ఇచ్చే ఇండోర్ స్టేడియంలో మ్యాట్‌లపై నిర్వహించే విధంగా క్రీడా కారులకు శిక్షణ ఇప్పించడం ద్వారా మంచి ఫలితాలను సాధించే అవకాశాలున్నాయన్నారు. ఈ శిక్షణ శిబిరం నిర్వహణకు కృషి చేసిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు బెల్లంకొండ రామచంద్రంగౌడ్, కబడ్డీ కోచ్ దేవరం రవీందర్‌రెడ్డి, సునీల్‌కుమార్, మస్తాన్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ వెంకటరెడ్డి, పట్టణ టిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, కడియం వెంకటరెడ్డి తదితరులుపాల్గొన్నారు.



## మాల మహానాడు రాష్ట్ర మహిళా కార్యదర్శిగా సావిత్రి నియామకం

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 13 ప్రభాతవార్త*
మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర మహిళా కార్యదర్శిగా హుజూర్‌నగర్ పట్టణం మాధవరాయినిగూడెంకు చెందినచప్పిడి సావిత్రి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు హైద్రాబాద్‌లో జరిగిన సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్య నియామకపత్రాన్ని సావిత్రికి అందజేశారు. ఈ సందర్భంగా సావిత్రి మాట్లాడుతూభారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్, స్వర్గీయ పి.వి.రావు ఆశయ సాధనకు కృషి చేస్తానని తెలిపారు. సంఘ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో బాద్యతలు అప్పగించిన సంఘ జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.



## ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

*డిండి, డిసెంబర్ 13 ప్రభాతవార్త*
ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన డిండి మండలకేంద్రంలోని జూనియర్ కళాశాలలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి డిండి పోలీసులు అందించిన వివరాల ప్రకారం మృతుడు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని తుమ్మలూరుకు చెందిన మంకాల రాజు(35)గా గుర్తించారు. తొలుత కళాశాలలోని చెట్టుకు ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరుగడంతో పోలీసులు రంగప్రవేశం చేసి మృతుని వివరాలను కనుగొన్నారు. మృతునికి భార్య, ఒక పాప ఉన్నట్లు తెలిసింది. కాగా మృతికి గల కారణాలు తెలియాల్సి వుంది. ఈమేరకు స్థానిక పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు డిండి ఎస్‌ఐ సురేష్ పేర్కొన్నారు. ఈ మేరకు శవాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం దేవరకొండ ఏరియా ఆసుపత్రికి తరలించారు.



# ఘనంగా ఎలిషాల జన్మదిన వేడుకలు

*చిట్యాల,13డిసెంబర్,ప్రభాతవార్త:*
ఆర్యవైశ్య ప్రముఖుడు,సంఘ సేవకుడు ఎలిషాల రవిప్రసాద్ జన్మదిన వేడుకలను చిట్యాల పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆర్యవైశ్య మహాసభ నల్లగొండ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై కేక్ స ్టట్‌చేశారు. ఈసందర్భంగా ఆయన రవిప్రసాద్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో 6వ సంఘం మండల అధ్యక్షులు తేరేటిపల్లిహనుమంతు, పట ్టణ అధ్యక్షుడు వాస విద్యాసాగర్, సంఘం బాధ్యులు బుస శ్రీనివాస్, కల్వకుంట్ల రవి, జెయారపు శివప్రసాద్, వేలుపల్లి వెంకటేశ్వర్లు, రంగం వెంకటేశ్వర్లు, మేడిశెట్టి ఉమా శంకర్, జయారపు రామకృష్ణ, జగిని వెంకన్న, బుద్ధ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులు అవుతా సైదులు

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 13:*



సీఐటీయు జిల్లా ఉపాధ్యాక్షులుగా అవుతా సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనెల 11, 12 తేదీలలో చిట్యాలలో జరిగిన సీఐటీయు నల్లగొండ జిల్లా మహాసభలలో నాలుగోసారి ఏకగ్రగీవంగా ఎ న్ను కున్నారు. ఈసందర్భంగా అవుతా సైదులు మాట్లాడుతూ ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం ్రనరేంద్రమోదీ కార్పోరేట్ సంస్థలకు యజమాన్యాలకు అనుకూలంగా సవరించి కార్మికులను శ్రమదోపిడి చేస్తున్నారని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పని చేస్తున్న కార్మికులకు అందరికి కనీస వేతనం 26వేలుగా నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. తనకు బాద్యతలు అప్పగించిన పైనాయకత్వానికి, కార్మిక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 13 ప్రభాతవార్త*



ఈనెల 21న ఖమ్మంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్ ్గయ నందమూరి తారక రామారావు విగ్రహఆవిష్కరణ సందర్భంగా ఏరా ్పటు చేసిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని హుజూర్‌నగర్ పట్టణపార్టీ అధ్యక్షుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్‌కె.అలీ పిలుపునిచ్చారు. మంగళవారం పట ్టణంలోజరిగిన టిడిపి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మా ట్లాడారు. తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్న పుడు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి జరిగిందని, టిఆర్‌ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీలేదని అనా ్నరు. రాబోయే ఎన్నికలలో టిడిపి గెలుపే లక్ష్యంగా కార ్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నలమాద శ్రీను, ఎలక వెంకటేశ్వర్లు, మంజునాథ శ్రీను, నేలపట్ల అంజయ్య, సురేష్, శ్రీను, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి

### ఎంపిపి లకుమల్ల జ్యోతిభిక్షం



*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 13 ప్రభాతవార్త*
ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి టిఆర్‌ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎంపిపి లకుమల్ల జ్యోతిభిక్షం అన్నారు. మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి దాచారం జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలకు సైన్స్ పరిక రాలు, క్రీడా సామాగ్రి అందజేసిన సందర్భంగా మాట్లాడారు. ఇప్పటికే మన ఊరు మన బడి పేరుతోపాఠశాలలనుప్రభుత్వం ఆ ధు నీ క రి ంచిందన్నారు. ప్రభుత్వ తోడ్పాటును సద్వినియోగపరుచుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశా లలోనే చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మినారాయణ, ఎంపిటిసిలుమండల రా జేష్, నందిపాటి నాగవేణి, టిఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అరిబండి సురేష్‌బాబు, ఎల్లబోయినలింగయ ్య, ఎంపిడివో శంకరయ్య, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం

**మాడ్గులపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:**

ప్రయాణీకులకు ఆర్టీసి అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని, ఆర్టీసీ బస్సులో ప్రయాణం నూటికి నూరుశాతం సురక్షితం అని మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ పాల్ అన్నారు. మంగళవారం మాడ్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలో ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సర్పంచి అలుగుబెల్లి గోవిందరెడ్డి మాట్లాడుతూ గతంలో మిర్యాలగూడ డిపో నుంచి వయా కుక్కడం మీదుగా నడిపిన తోపుచర్ల పుచ్చకాయలగూడెం బస్సు సర్వీస్‌తో పాటు విశాఖ ప్యాక్టరీ, రెడ్డి ల్యాబ్, వెళ్లే కార్మికులకు అందుబాటులో ఉండేందుకు పూసలపాడు వరకు బస్సు సౌకర య్ం కల్పించాలని కోరారు. కుక్కడం పరిసర ప్రాంతాల ప్రజలు హైద్రాబాద్ వెళ్లాలన్నా, రావాలన్నా ప్రతి బస్సు సర్వీసును ఆపాలని కోరగా డిఎం సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా డిఎం పాల్ మాట్లాడుతూ మిర్యాలగూడ నల్లగొండ రూట్లో ప్రతి 15నిమిషాలకు ఒక బస్‌ను అటుఇటు తిప్పడం జరుగుతున్నందున



ప్రయాణీకులు ఏలాంటి ప్రమాదాలు జరగకుండా ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణించి సురక్షితంగా గమ య్స్థానాలకు చేరుకోవాలన్నారు. ఆర్టీసీ బస్సులో రాయితీపాసులు వికలాంగులకు, విద్యార్ధులకు, డయాలసిస్ రోగులకు తక్కువ చార్జీతో ఫ్రీగా ప్రయాణించే వెసులుబాటు కలి ్పంచడం జరిగిందన్నారు. అయ్యప్పస్వాములకు ప్రత్యేక బస్సులను విహారాయాత్రలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సుల సౌకర య్ం కలిపిస్తున్నందున వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసిఎస్‌టిఐ వీరబాబు సిబ ్బందితో పాటు ప్రజలు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల వద్ద సమాచారంలేదు.. ఇది సరైన పద్దతికాదు

**భువనగిరి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**

జిల్లా అధికారుల వద్ద తమ శాఖకు సంబందించిన పూర్తి సమాచారం లేదని జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం భువనగిరి జెడ్పి సమావేశ మంధిరంలో 1వ, 7వ, 2వ గ్రామీణ అభివృద్ధి స్థాయి సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిచైర్మన్ సందీప్‌రెడ్డి మాటా ్లడుతూ అధికారులు తమ శాఖకు సంబందించి పనులు ఎంతవరకు జరిగాయో, ఎంతవరకు జరుగుతున్నాయో తెలుసుకోలేకపోతున్నారని, అధికారుల వద్ద లేనిసమాచారం ప్రజాప్రతినిధుల వద్ద ఉందని, రోడ్ల పనులు ఎందుకు ముందుకు సాగడంలేదని ఆయా శాఖలకు సంబందించిన అధికారులను ప్రశ్నించారు. కొన్ని పనులకు సంబందించి నిధులు మంజూరైనా కూడా పనులు ఎందుకు ముందుకు సాగడంలేదని చెప్పాలన్నారు. జిల్లాలోని 17 మండలాల్లో 75 క్రీడా ప్రాంగనాలు పూర్తి చేసినట్లు 98 క్రీడా ప్రాంగనాలు పూర్తి కావాల్సి వుందన్నారు. జిల్లాలో 418 వైకుంఠదామాలకు గాను 372 వైకుంఠ దామాలకు నల్లా కనెక్షన్‌లు ఇచ్చినట్లు, 641 పాఠశాలలు, 765




అంగన్‌వాడి కేంద్రాలు, 43 ఎస్సి,ఎస్టి, బిసి మైనార్టీ వసతిగృహాలకు మిషన్ బగీరథ కింద నల్లా కనెక్షన్ ఇచ్చినట్లు తెలిపారు. అధికారులు సమిష్టిగా పనిచేసి జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ సిహెచ్ కృష్ణరెడ్డి, డిప్యూటి సిఈఓ శ్రీనివాస్‌రావు, మోటకొండూర్ జెడ్పిటిసి పల్లా వెంకట్‌రెడ్డి, సంస్థాన్ నారాయణపురం జెడ్పిటిసి వీరమల్ల బాబు, మోత్కూర్ జెడ్పిటిసి శారధ, ఆత్మకూర్ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్‌లు కేటాయించాలి

**భువనగిరి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 12 శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ రఫియుద్దిన్ గోరి పేర్కొన్నారు. అప్పుడు కేసిఆర్ ముస్లింలకు అనేక హామిలు ఇచ్చారని ప్రభుత్వం రాగానే నాలుగు నెలల్లో 12 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని హామి ఇచ్చి అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలు గడుస్తున్నా హామీలు మాత్రం అమలు జరగడంలేదన్నారు. సుదీర్ కమిటి నివేధికలో రాష్ట్రవ్యాప్తంగా 15 శాతం ఉన్న ముస్లిం మైనార్టీల స్థితిగతులు అందులో 85 శాతం మంది దారిద్ర్య రేఖకు దిగువ ఉన్నారని, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయంగా, సామాజికంగా వెనుకబాటుతనానికి గురవుతున్నారని రాష్ట్రంలో దళితులకంటే దయనీయ స్థితిలో జీవనం కొనసాగిస్తున్నారని నివేధికంలో పేర్కొన్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్యాక్రంతమైన వక్ఫ్‌బోర్డు భూములను తిరిగి స్వాదీనం చేసుకోవడానికి జుడీషనల్ పవర్ కల్పిస్తామని కోట్లాడి రూపాయల విలువైన వక్ఫ్ భూములను స్వాదీనం చేసుకుంటామని అన్నారు. ఇంతవరకు అమలు చేయలేదన్నారు. స్టేట్ మైనార్టీ కమీషన్ కూడా ఇంతవరకు ఏర్పాటు చేయలదేని ఆవేధన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే ఉర్దూ బాషకు రెండో ప్రాదన్యతనిస్తూ ప్రత్యేక డిఎస్సి ద్వారా ఉర్దూ టీచర్ పోస్టులను భర్తీ చేస్తామన్నారు. కానీ అమలుకు న ోచుకోలేదన్నారు. కేసిఆర్ అధికారంలోకి రావడానికి 12 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని 8 సంవత్సరాలు దాటి రెండు అధికారం అ ను భవిస్తున్నారని, డిల్లీలో కే ంద్రప్రభుత్వం రిజర్వేషన్ అమలు చేయకపోతే సునామి సృష్టిస్తారని అన్నారని కానీ అమలు



కాలేదన్నారు. పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి గురించి తప్పుగా మాట్లాడితే ఊ రుకునేదిలేదని హెచ్చరించారు.

# మృతుల కుటుంబాల ఆర్ధిక సహాయం

**గుండాల, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**

మండలంలోని గంగాపురం గ్రామంలో చనిపోయిన జమాల్‌బి కుటుంబానికి స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి సహకారంతో రూ.5000 సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దార సైదులు అందజేశారు. అలాగే అంబాల గ్రామంలో చనిపోయిన అంబాల రాజు కుటుంబానికి స్థానిక ఎంపిటిసి పొన్నగాని మహేష్ గౌడ్ రూ.5000 ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. ఆపదకాలంలో ఆపన్నహస్తం అందివ్వడానికి ముందుకు వచ్చిన స్థానిక ఎమ్మెల్యే, ఎంపిటిసి మహేష్ గౌడ్‌ను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీనూరి వెంకన్న, ఎండి.హలీమ్, దయ్యాల అరవింద్, మజ్జిగ సాయికుమార్, తీగల చంద్రయ్య, బీసు ప్రశాంత్, చింత కుమురయ్య తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి నిర్మలా సీతారామన్ క్షమాపన చెప్పాలి

**భువనగిరి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**

పార్లమెంట్ సీతాకాల సమావేశంలో ఆర్ధిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి మజహార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మజహార్ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో టిపిసిసి అద్యక్షులు రేవంత్‌రెడ్డి తెలంగాణ హిందిపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖడిస్తున్నామని, అసలు నిర్మల సీతారామన్ ఒక కేంద్రమంత్రి అయిఉండి తోటి ఎంపిలతో ఇలా మాట్లాడవచ్చా అని నిలదీశారు. నిర్మలా సీతారామన్‌కు హింది గురించి ఏం తెలుసని ప్రశ్నించారు. మరొక్కసారి తెలంగాణ హింది గురించి కానీ, రేవంత్‌రెడ్డి గురించికానీ మాట్లాడితే ఊరుకునేదిలేదని హెచ్చరించారు.

# రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి తక్షణమే క్షమాపణ చెప్పాలి

**డిండి, డిసెంబర్ 13 ప్రభాతవార్త**



తెలంగాణకు చెందిన ఎంపి, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ చేసిన వ్యాఖ్యాలకు ఆమె తక్షణమే క్షమాపణ చెప్పాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మితిరుపతినాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ చట్టసభలో పార్లమెంటు సాక్షిగా రేవంత్‌రెడ్డి హిందిలో ప్రశ్నించిన విధానాన్ని ఉద్దేశించి మీరు హిందీభాష సరియైన రీతిలో మాట్లాడలేరని వ్యంగ్యంగా మాట్లాడటం చాలా బాధకరమని, తక్షణమే రేవంత్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ నాయకులు సాయి నాయక్, చరణ్, రమావత్ మోతీలాల్‌నాయక్, సుబ్బు, మధునాయక్, సోషల్ మీడియ జాతీయ కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# షర్మిల హౌస్ అరెస్టును ఖండించిన అతహార్

**భువనగిరి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల చేపట్టిన ప్రజాప్రస్తాన పాదయాత్ర తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడాన్ని సవాల్ చేస్తూ



హైకోర్టును ఆశ్రయించిన వైఎస్ షర్మిలను కనీసం హైకోర్టుకు వెళ్లకుండా హౌస్ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు మహ్మద్ అతహార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అసలు తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బ్రతికుందా లేదా అని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతుకలను నొక్కడమే కెసిఆర్ పని అని, ప్రతిపక్షాలు లేకుండా షిట్లర్ పాలన కొనసాగించాలని రాష్ట్రప్రభుత్వం చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవ్వరు ఎన్ని ఇబ్బందులు పెట్టినా షర్మిల బయపడేదికాదని, అక్కడుంది వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రక్తం అని, అక్రమ అరెస్టులకు, కేసులకు, బెదిరింపులకు బయపడేదికాదని అన్నారు. ఒక మహిళను ఎన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారో, ఎన్ని విధాలుగా గొంతునొక్కుతున్నారో ప్రజలు గ్రహిస్తునా ్నరని అన్నారు.

# బిజెపిలో చేరుతున్న వట్టిపల్లి

**భువనగిరి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**

టిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యులు, తెలంగాణ ఉద్యమకారుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సమక్షంలో ఈ నెల 15న కరీంనగర్‌లో బిజెపిలో చేరుతున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్‌రావు తెలిపారు. టిఆర్ఎస్ వ్యవస్థాపక సభ్యుడిగా, తెలంగాణ ఉద్యమంలో టిఆర్ఎస్ బలోపేతం కోసం సిఎం కెసిఆర్‌తో కలిసి శ్రీనివాస్‌రావు దీర్ఘకాలికంగా పనిచేశారు. కాగా నేడు రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్య బిజెపితోనే తెలంగాణకు న్యాయం జరుగుతుందనే నిర్ణయంతో బిజెపిలో చేరనున్నట్లు తెలిపారు. ఆయన రాకతో జిల్లాలో బిజెపి మరింత బలోపేతం అవుతుందని శ్యాంసుందర్‌రావు పేర్కొన్నారు.

# పాస్టర్స్ ఫాలోషిప్ పరంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు

**భువనగిరి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :**

స్థానిక ఫంక్షన్‌హాల్‌లో భువనగిరి మండల పాస్టర్స్ ఫాలోషిప్ పరంగా ఐక్య క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ రామ్ పోగు పాల్గొని క్రిస్మస్ వేడుకలు అందరూ ఘనంగా నిర్వహించాలి అని తెలిపారు. యేసు తెలిపిన బాటలో



క్రైస్తవులు నడవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాల్గురి జాన్‌ప్రసాద్, పాల్‌రాజ్, దినకర్, సుదర్శన్, సంజీవ, జాన్సన్, రమేష్, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలకు పెన్షన్స్ ఇవ్వాలి

<u>*మోత్కూర్, డిసెంబర్ 13 ప్రభాతవార్త :*</u>

వ్యవసాయ కూలీలకు పెన్షన్‌లు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం భువనగిరి కౌన్సిల్ సమావేశం మోత్కూర్ కెఆర్ భవన్‌లో ఉప్పల ముత్యాలు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కలకొండ కాంతయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసి ఏ ఒక్కటీ పరిష్కారం చేయకుండా వ్యవసాయ కార్మికుల పొట్టకొడుతుందని ఆయన విమర్శించారు. కేంద్రంలో నరేంద్రమోడి సర్కారు విపరీతంగా గ్యాస్ ధరలు, డీజిల్ ధరలు పెంచుతూ నిత్యవసర వస్తువులు కార్మికులు కొనలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. మహాత్మాగాంధి జాతీయ ఉపాధిహామి పథకంలో పనిచేస్తున్న కార్మికులకు అన్ని రకాల పనిముట్లు ఉచితంగా సరఫరా చేసి రోజువారి కూలీ రూ.600 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కెటిఆర్ ప్రభుత్వం ఎన్నికల ముందు డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, వీటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా మోసం చేస్తుందని విమర్శించారు. వ్యవసాయ కార్మికులకు, వ్యవసాయ కూలీలకు ఇండ్లు మంజూరు చేసి ఎలాంటి శరతులు లేకుండా ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సరిగంజి వీరస్వామి, జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు చేడె చంద్రయ్య, మోత్కూర్, అడ్డగూడూర్ సిపిఐ మండల కార్యదర్శులు అన్నెపు వెంకట్, బిక్షమయ్య, వ్యాకాస జిల్లా ఉపాధ్యక్షులు కె.పోశాలు, సహాయ కార్యదర్శి జిట్ట రాములు, వడ్లకొండ భారతమ్మ, వల్లపు అంతయ్య, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.




## చేరికలతో పుంజుకుంటున్న తెరాస

<u>*అడ్డగూడూర్, డిసెంబర్ 13 ప్రభాతవార్త :*</u>



మండలానికి చెందిన పలు పార్టీల కార్యకర్తలు రోజు రోజుకు టిఆర్ఎస్ పార్టీలో చేరుతుండడంతో మండలంలో టిఆర్ఎస్ ఎదురులేని శక్తిగా పుంజుకుంటుందని మండల అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ నివాసంలో డిరేపాక గ్రామానికి చెందిన సుమారు 100 మంది పలు పార్టీల నుండి ఎమ్మెల్యే కిషోర్ సమక్షంలో తెరాసలో చేరారు. చేరినవారిలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సురారం నవీన్, చిప్పలపల్లి మహేష్, సతీష్, ముక్కాముల సైదులు, పాపయ్య, ప్రవీణ్, మల్లయ్య, సోమయ్య తదితరులతో పెద్దసంఖ్యలో మహిళలు, పలువురు చేరారు. చేరినవారందరికీ గులాభి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ద్దెద పురుశోత్తంరెడ్డి, మాజి ఏఎంసి చైర్మన్ మహేందర్‌నాద్, జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి, మండల ప్రధాన కార్యదర్శి సత్యంగౌడ్, వెంకట్‌రెడ్డి, చలపతిరెడ్డి, బైరు లింగయ్య, శ్రీరాముల అయోధ్య, మేకల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## హరీష్‌రావుకు కృతజ్ఞతలు తెలిపిన వంగపల్లి శ్రీనివాస్

<u>*మోటకొండూర్, డిసెంబర్ 13 ప్రభాతవార్త :*</u>



వంగపల్లి అండర్ బ్రిడ్జికి రూ.17 కోట్లు మంజూరు చేసినందుకు మంగళవారం మంత్రి హరీష్‌రావు నివాసంలో టిఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదగిరిగుట్ట మండలం నుండి మోటకొండూర్, ఆత్మకూర్, గుండాల, మోత్కూర్ వెళ్లేదారిలో వంగపల్లి వద్ద జాతీయ రహదారిపై అండర్‌బ్రిడ్జి కోసం చేపడుతున్న పోరాటఫలితంగానే తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సహకారంతో 17 కోట్లు మంజూరు చేసినందుకు ఈ ప్రాంత ప్రజలు హరీష్‌రావుకు రుణపడి ఉంటారన్నారు. మోటకొండూర్ మండల అభివృద్ధిలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటల వైద్య సేవ సదుపాయం కల్పించినందుకు మరియు సబ్ పోస్టఫిసు ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మండల అభివృద్ధిలో తనవంతు కృషి చేస్తున్న మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞత తెలిపారు.

## దివీస్ ల్యాబరెటరీస్ ఆద్వర్యంలో ఉచిత మెగా వైద్య శిభిరం



<u>*వలిగొండ, డిసెంబర్ 13 ప్రభాతవార్త :*</u>

మండలంలోని గొల్నెపల్లి గ్రామంలో మంగళవారం దివీస్ ల్యాబరేటరీస్ లిమిటెడ్ మరియు పిహెచ్‌సి జిల్లా హెల్త్ ఆఫీస్ సమన్వయంతో ఉచిత మెగా వైద్య శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గూడూరు శివశంకర్‌రెడ్డి ఆద్వర్యంలో ఉచిత మందులను అందజేశారు. డిప్యూటి డిఎంహెచ్ఓ యశోధ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. డాక్టర్ సుమన్ కళ్యాణ్, అసిస్టెంట్ సబిత, డాక్టర్ల బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దివీస్‌వారు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు. వైద్య, విద్య, గ్రామ అభివృద్ధిలో ఎంతో ప్రముఖ పాత్ర పోశిస్తున్నారని కొనియాడారు. దివీస్ ఆద్వర్యంలో ఉచిత వైద్యశిభిరం నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎం.వెంకట్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి సరిత, వార్డు సభ్యులు అంజనేయులు, కావ్య, చందన, సునిత, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జ్ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, మాజి సర్పంచ్ యాదయ్య, హెచ్ఈఓ వెంకటరమణ, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో భారాసాలో చేరిన గోలి భిక్షమయ్య

<u>*చిట్యాల రూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త*</u>

రాష్ట్రంలో సీఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన రజక సంఘం అధ్యక్షుడు గోలి భిక్షమయ్య మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయనకు ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం భిక్షమయ్య గ్రామంలో కమ్యూనిటీ భవనం, రజకుల కుల దైవం మడివాల దేవాలయం నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన నిర్మాణాలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆరూరి శ్రీశైలం, ఉపసర్పంచ్ మహంకాళి మచ్చేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతకింది వెంకటేశం, వార్డు సభ్యులు పైళ్ల రఘుమారెడ్డి, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు బొంతల రామకృష్ణారెడ్డి, నాతి శ్రీనివాస్, దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, గోలి అంజయ్య, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అరుణ్‌ఖాన్ జయంతి వేడుకలు



<u>*భువనగిరి, డిసెంబర్ 13 ప్రభాతవార్త :*</u>

పట్టణంలోని ప్రముఖ వైద్య నిపుణులు అరుణ్‌ఖాన్ జయంతి వేడుకలను పట్టణంలోని వైఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సంరదర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన అంజనేయులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మొయినుద్దిన్ ఖాన్, ఫిరోజ్‌ఖాన్, మాస ఖాన్, మాజి మున్సిపల్ చైర్మన్ దోనకొండ వనిత, కౌన్సిలర్ మమ్మద్ సలావుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## శభరిమలకు బయలుదేరిన స్వాములు

<u>*బీబీనగర్, డిసెంబర్ 13 ప్రభాతవార్త :*</u>



మండలంలోని మహదేవపురం గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో అయ్యప్ప సన్నిదానం ఏర్పాటు చేసుకుని 41 రోజులు మండల దీక్ష పూర్తి చేసుకున్న మాలదారులు మంగళవారం ఇరుముడితో శభరికి బయలుదేరి వెళ్లారు. బర్ల అంజనేయులు గురుస్వామి ఆద్వర్యంలో ఇరుముడిదారణ జరిగింది. ఆలయ ప్రాంగణం అయ్యప్ప నామస్మరణతో మారుమోగిపోయింది. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు బొర్ర రమేష్, రావుల శేఖర్, స్వాములు రావుల నవీన్‌కుమార్, దండెం ప్రభాకర్, వెంకటేశ్, రవీందర్, కృష్ణ, వంశి, లింగస్వామి, సాయి, వెంకటేష్, రాము, రాజు, అర్షిక్ తదితరులు ఉన్నారు.

## ఎల్‌ఓసి చెక్కు పంపిణి

<u>*భూదాన్‌పోచంపల్లి రూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త :*</u>



పురపాలక పరిధిలోని 7వ వార్డు వెంకటరమణ కాలనీకి చెందిన కండె శ్రీనివాస్‌కు తలకు శస్త్ర చికిత్స నిమిత్తం మంగళవారం ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి సహకారంతో రూ.2 లక్షల ఎల్‌ఓసి చెక్కును మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బాతిక లింగస్వామి, కౌన్సిలర్ గుండు మధు, పట్టణ కార్యదర్శి గుణిగంటి మల్లేశం, మార్కెట్ కమిటి డైరెక్టర్ దొరమోని చంద్రం, ప్రభాకర్, గుండు ప్రవీణ్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ది కోసం కృషి చేస్తా

<u>*వలిగొండ, డిసెంబర్ 13 ప్రభాతవార్త :*</u>



కాంగ్రెస్ పార్టీ అభివృద్ది కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి నూతనంగా నియమితులైన పట్టణానికి చెందిన ఎల్లంకి పూజిత పేర్కొన్నారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో వివిద హోదాల్లో ఉండి చేస్తున్న సేవలను గుర్తించి యువజన కాంగ్రెస్ రాష్ట్ర అద్యక్షులు కొత్తకాపు శివసేన రెడ్డి రాష్ట్ర కార్యదర్శిగా నియమించారని, తన నియామకానికి కృషి చేసిన పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డిసిసి అద్యక్షులు అనీల్‌కుమార్‌రెడ్డి కృతజ్ఞత తెలిపారు.

# అదుపు తప్పి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా

## క్షతగాత్రులను నార్కెట్‌పల్లి కామినేనికి తరలింపు



*చిట్యాల రూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

అతి వేగంగా వెళ్తున్న ఆరెంజ్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి బోల్తా పడి తొమ్మిది మందికి గాయాలైన సంఘటన మండలంలోని వట్టిమర్తి గ్రామ స్టేజి వద్ద 65వ నెంబర్ జాతీయ రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. ఎస్ఐ ఎస్. ధర్మా తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు నుండి హైద్రాబాద్ వైపుకు వెళ్తున్న ఆరెంజ్ ట్రావెల్స్ బస్సు మంగళవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో అతి వేగంగా వెళ్తూ అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 40 మంది ప్రయాణీకులు ఉన్నారు. వీరిలో 8 మందికి స్వల్ప గాయాలు కాగా డ్రైవర్ గంగరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నార్కెట్‌పల్లి కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగినప్పుడు బస్సు రోడ్డుకు అడ్డంగా పడడంతో కొద్దిసేపు జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు, జిఎంఆర్ పెట్రోలింగ్ సిబ్బంది క్రేన్ సహాయంతో బస్సును పక్కకు తీసి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశారు. నార్కెట్‌పల్లి సిఐ శివరాంరెడ్డి, ఎస్ఐ ధర్మా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాధితుల ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. డ్రైవర్ బస్సును అతివేగంగా నడుపుతూ అదుపు చేయలేకపోవడంతోనే ప్రమాదం చోటుచేసుకుందని పోలీసులు పేర్కొన్నారు. ప్రయాణీకుడు తెనాలి ప్రవీణ్ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పిల్లలు బడి మానేయకుండా చూడాలి

*చిట్యాల రూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

బడి ఈడు పిల్లలను బడి మానేయకుండా చూడాలని సర్పంచ్ పాలెం మాధవి మల్లేష్‌గౌడ్ అన్నారు. మండలంలోని ఏపూర్ గ్రామంలో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో మంగళవారం బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరై గోడప్రతులను ఆవిష్కరించి మాట్లాడారు. బాలలు జీవించే హక్కు, రక్షణ పొందడం, అభివృద్ధి, భాగస్వామ్య హక్కులపై అవగాహన పెంచుకోవాలన్నారు. భ్రూణ హత్యలు జరగకుండా కాపాడుకోవాలన్నారు. లింగ వివక్షను రూపుమాపాలని, గ్రామాల్లో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, పోషకాహార లోపాన్ని గుర్తించాలని, సంతానం లేని వారు చట్టం ప్రకారం పిల్లలను దత్తత తీసుకోవడంపై వేధింపులకు గురవుతున్నట్లు తెలిస్తే ఫిర్యాధు చేయాలని గ్రామస్తులకు, విద్యార్ధులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుర్వి లింగస్వామి, పంచాయితీ కార్యదర్శి మేకల వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు సోమగాని సైదులు, కోఆప్షన్ సభ్యులు మునుకుంట్ల శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు ధనలక్ష్మి, హంసమ్మ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వాడవాడలా ఆవిర్భావ దినోత్సవాలను నిర్వహించాలి

*కోదాడ రూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

పేదలకు అండ సిపిఐ జెండా అని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పట్టణంలోని భూపేష్ భవన్‌లో నియోజకవర్గ జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్రోద్యమం కంటే ముందు స్థాపించబడిన సిపిఐ పార్టీ ప్రజల కోసం అనేక ఉద్యమాలు చేసిందన్నారు. భూమి, భుక్తి, దున్నేవాడికే భూమి కోసం 4500 మంది కమ్యూనిస్టు నాయకులు బలై 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీదేనన్నారు. బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దుతో తెలంగాణ సాయుధ పోరాటంలో భారత కమ్యూనిస్టు పార్టీ పాత్ర కీలకమైందన్నారు. గ్రామగ్రామాన పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యకర్తల్లో నూతన ఉత్సాహం తేవాలన్నారు. జనవరి 19న నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, గున్నా చంద్రశేఖర్‌లు హాజరుకానున్నట్లు తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు మేకల శ్రీనివాసరావు, మండవ వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.




# నామినేటెడ్ పదవుల్లో బిసిలకు అన్యాయం

*మిర్యాలగూడ అర్బన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

తెలంగాణ మలి దశ ఉద్యమ నేత, బిసి నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారికి తెలంగాణ ప్రభుత్వం నామినేటెడ్ పదవి ఇవ్వాలని మిర్యాలగూడ బిసి జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో బిసి నాయకులు మారం శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం కేటాయిస్తున్న నామినేటెడ్ పదవుల్లో బిసిలకు అన్యాయం జరుగుతుందన్నారు. నియోజకవర్గానికి చెందిన నాగార్జునాచారి విద్యార్థి దశ నుండి రాజకీయాల్లో ఉంటూ కెసిఆర్ అధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ సమయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడుగా, టిఆర్ఎస్ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్‌గా పనిచేసిన ఘనత ఉందన్నారు. బిసిల ప్రాబల్యం ఎక్కువగా ఉన్న మిర్యాలగూడలో బిసి నేతకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బంటు సైదులు, సర్నాల వెంకన్నయాదవ్, రాపోలు పరమేష్, జయరాజు, నాగభూషణం, చంద్రశేఖర్, బంటు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఈశ్వరాచారి, బంటు కవిత తదితరులు పాల్గొన్నారు.



# చింతరెడ్డికి పలువురు అభినందనలు

*మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త*



జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులుగా నియమితులైన టిఆర్ఎస్ జిల్లా నాయకులు, మిర్యాలగూడ మాజీ ఎఎంసి చైర్మన్ చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు. మంగళవారం తన నివాసంలో ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మిలు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. వారి వెంట ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావులున్నారు. అదే విధంగా అలగడప పాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, ఎంపిటిసి వెలిశెట్టి వీరవేణి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్ తదితరులు అయనను కలిసి అభినందనలు తెలియజేశారు. అనంతరం శ్రీనివాస్‌రెడ్డిని మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపారు.

# దేశానికి శాస్త్రీయ దృక్పథం ఎంతో అవసరం




*మిర్యాలగూడ అర్బన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

శాస్త్రీయ దృక్పథం లేని సమాజం అధోగతి పాలవుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ అన్నారు. మంగళవారం పట్టణంలోని శివానిటెక్నోస్కూల్‌లో జరిగిన అల్లం కిరణ్ 15వ వర్ధంతి సభలో అయన పాల్గొని మాట్లాడుతూ దేశానికి శాస్త్రీయ దృక్పథం ఎంతో అవసరమని, విద్యార్థులు ఆ వైపు పయనించాలన్నారు. వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కవి విమర్శకులు అంబటి సురేందర్‌రాజు, కార్టూనిస్ట్ శంకర్, మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు, అంబటి నాగయ్య, ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షులు శ్యాంసుందర్‌రెడ్డి, వరప్రసాద్, డాక్టర్ సాహితి, సాంబశివరావు, కందుకూరి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తా

**-రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ విజయసింహారెడ్డి**



*మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

ముస్లీం మైనార్టీల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని రాష్ట్ర అగ్రో ఇండస్ట్రీస్ కార్పోరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. మంగళవారం మస్జిద్ సరాకరేమీరాలంలో అలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా అధ్యక్షుడు మిలాద్ కమిటి అధ్యక్షుడు ఎంఎ సమీఖాద్రి అధ్యక్షతన విజయసింహారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేశానని, భవిష్యత్‌లో చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, నాయకులు నాగార్జునాచారి, చిట్టిబాబు, పరంగి రాము, కౌన్సిలర్లు ఎంఎ సలీం, ఇలియాస్‌తో పాటు ఎండి ఖాదర్, మాజీ వైస్‌చైర్మన్ మగ్దూంపాషా, మజిద్ కమిటి అధ్యక్షుడు ఎండి మహిమూద్‌అలీ, మన్నాన్, యూసుఫ్‌అలీ, ఖాజాహమీదొద్దీన్, ఎండి అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లం నారాయణ జన్మదిన వేడుకలు

*మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 13 ప్రభాతవార్త*



అక్షర యోధుడు తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ పుట్టిన రోజు వేడుకలను మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అల్లం నారాయణ మిర్యాలగూడకు విచ్చేసిన సందర్భంగా టియుడబ్ల్యూజె (హెచ్-143) యూనియన్ నాయకులు, నల్లగొండ జిల్లా ప్రధానకార్యదర్శి జయశంకర్, సీనియర్ జర్నలిస్టులు, ఎన్‌బిఆర్‌ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు క్యాంపు కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించారు. కేక్‌కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించిన అనంతరం అల్లం నారాయణకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, టియుడబ్ల్యూజే (హెచ్-143) నాయకులు ఎండి అస్లాం, మల్లె నాగిరెడ్డి, అన్నెబోయిన మట్టయ్య, జంగా లక్ష్మణ్‌యాదవ్, బొంగరాల మట్టయ్య, సుమన్, రంగా శ్రీనివాస్, రమేష్‌నాయక్, రాజారాం, వెంకట్, సుదర్శన్, అహ్మద్, నాసారుద్దీన్, ఉమర్, మంద లక్ష్మణ్, విష్ణు, కృష్ణప్రసాద్, రఫీ, నకాష్ శ్రీనివాస్, ఖాజా, బిఆర్‌ఎస్‌వి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎండి షోయబ్, యూనియన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ట్రాక్టర్ బోల్తా. తృటిలో తప్పిన ప్రమాదం



*త్రిపురారం, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

మండలంలోని బొర్రాయిపాలెం గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్‌తో సహా బోల్తాపడిన సంఘటన మంగళవాం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బొర్రాయిపాలెం గ్రామంలో వ్యక్తి మృతి చెందడంతో అతని దహన సంస్కరాల నిమిత్తం గ్రామపంచాయతీ ట్రాక్టర్ ట్యాంకర్‌తో నీళ్లు తరలిస్తు ఒడగా పంచాయతీలో దినసరి కూలీగా పనిచేస్తున్న కోట సైదులు ట్యాంకర్‌ను రోడ్డుకు ఎక్కిస్తున్న సమయంలో అదుపుతప్పి బోల్తాపడినట్లు తెలిపారు. ఘనటలో డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెనుప్రమాదం తప్పిందన్నారు.

## ఇరుముడి ప్రధానంలో పాల్గొన్న బీర్ల ఐలయ్య



*రాజపేట డిసెంబర్ 13, ప్రభాతవార్త:*

రాజపేట మండలం చల్లూరు గ్రామంలో అయ్యప్ప స్వాములు 41 రోజుల మండల దీక్ష పూర్తి చేసుకొని శబరిమల వెళ్తున్న సందర్భంగా మంగళవారం ఇరుముడి పూజా కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా సీసీరోడ్డు నిర్మాణ పనులు





*నాగార్జునసాగర్, డిసెంబర్ 13 ప్రభాతవార్త:*

కృష్ణవేణి స్కూల్ దగ్గర ఈటెపు నివాస గృహాల దగ్గర జెసిబితో రోడ్డును లోతుగా తవ్వకుండా పైన తవ్వి మట్టి తొలగించకుండా అదే మట్టిలో కంకరచిప్స్ బోసి చదును చేస్తున్నారు. అదే మట్టిలో కనీసం మాల్ మిక్సింగ్ కంకర వేసి ఒకరోజు తరువాత రోడ్డు వేయాలి. అలా కాకుండా వర్షం పడుతున్న తూతూ మంత్రంగా పైపైన కంకర వేసి సరిపెడుతున్నారు. రోడ్డును సరిచేయకుండా కంకర బెడ్ వేసి ఒకరోజు ఆగి వేయకుండా డైరెక్ట్‌గా మాల్ వేస్తున్నారు. అడిగితే అందరు చెప్పేవాళ్లే అని అంటున్నారని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల డబ్బుతోటే కదా రోడ్డు వేసేది వాళ్ల జేబులో నుండి వేస్తున్నట్లు చేస్తున్నారు. ఒక తప్పును కప్పిపుచ్చుకోవడానికి మరొక తప్పు చేస్తున్నారు. రోడ్డు లోతుగా, తవ్వి వేయకుండా పైపైన వేయడంతో రోడ్డు ఎత్తు అయిపోయి వర్షం పడితే వర్షం నీళ్లు మొత్తం ఇళ్లలోకి వచ్చే విధంగా ఉన్నది. రోడ్డు ఇరువైపుల కాలువలు తీసి రోడ్డు వేస్తే బాగుండేది. క్వార్టర్లు దిగుకైపోయి వర్షం నీరు పల్లం వైపు వెళ్లకుండా ఇళ్లలోకి బురద నీరు వచ్చి చేరేటట్లుగా మారింది. దీంతో రోడ్డు వేసిన లాభమే ఉండదని కాలనీ ప్రజలు అంటున్నారు. కనీసం వాటర్ లెవల్‌పైప్ తోటి మెజర్మెంట్ లేకుండా కనీసం రోడ్డు పల్లం వైపు స్లోప్ పెట్టకుండా వర్షం పడ్డ నీళ్లు ఇళ్లలోకి పోయేటట్లు రోడ్డు వేస్తున్నారు. ఇళ్లలోకి వర్షం నీరు చేరితే దీనికి ఎవరు బాధ్యులు, వర్షం నీళ్లు నివాస గృహాలలోకి పోకుండా సమస్యను పరిష్కారించాలి లేని యెడల మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయించాల్సి ఉంటుంది. చెర్కా యాదగిరి కాలనీవాసులు కోరుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు కాంట్రాక్టర్ స్పందించాలని అంటున్నారు.

## పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అల్పాహారం

*యాదగిరిగుట్ట, డిసెంబర్ 13, ప్రభాతవార్త*



రాజాపేటకు చెందిన శ్రీ పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ ఎస్సీ బిల్డర్స్ డెవలపర్స్ ఎండి గురుస్వామి పుల్లూరి ఉపేందర్ 33వ రోజు సోమవారం రాత్రి 350 మంది అయ్యప్ప స్వాములకు అల్పాహారం అందజేశారు. 41 రోజులపాటు అందించే ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధికంగా పాల్గొని గురుస్వామి పుల్లూరు ఉపేందర్‌ను అభినందించారు.

## రేవంత్ రెడ్డికి నిర్మలా సీతారామన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:*

ఇటీవల పార్లమెంటు సమావేశంలో రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మల్కాజ్‌గిరి పార్లమెంటు సభ్యులు రేవంత్ రెడ్డిని అవమానికించిన కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ వెంటనే క్షమాపణ చెప్పాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి డిమాండు చేశారు. మంగళవారం మండలంలోని రెడ్యాల గ్రామంలో ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి హిందీలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసాలను పార్లమెంటు సాక్షిగా ప్రశ్నిస్తే రూపాయి విలువ తగ్గడానికి కారకులు మోదీ అని 1947 నుండి 2014 వరకు దేశాభివృద్ధి కొరకు అంతకు ముందు ఉన్న ప్రధాన మంత్రులు 55 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేస్తే మోదీ ప్రధాని అయ్యాక ఎనిమిదేళ్లలో 80 లక్షల కోట్ల రూపాయలు అప్పుచేసి దేశాన్ని కార్పోరేట్ పెట్టుబడిదారులకు దారాదత్తం చేస్తున్నారని ప్రశ్నిస్తుండగా తెలంగాణ రాష్ట్రం నుండి వచ్చిన రేవంత్ రెడ్డికి హిందీ సరిగ్గా మాట్లాడడం రాదని నేను కూడా ఆయన మాట్లాడే హిందీలోనే సమాధానం చెబుతానని అవమానకరంగా మాట్లాడిన కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు.

## అక్రమ కేసులను నిరసిస్తూ ధర్నా

*మునగాల, డిసెంబర్ 13 ప్రభాతవార్త*

మండల పరిధిలోని వియరాఘవపురంలో ఇటీవల అప్పుల భాదతాళలేక మృతి చెందిన గ్రామానికి చెందిన గోదేశి నరేంద్రబాబు మృతి చెందిన విషయం తెలిసిందే. అప్పులు తీర్చాలని కుటుంబ సభ్యులను అడిగిన బాదితుల పట్ల అక్రమ కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా భాదితులు మాట్లాడుతూ సన్న, చిన్న కారు రైతులు మృతునికి అప్పులు ఇచ్చి తిరిగి ఇవ్వమని అడిగిన క్రమంలో కుటుంబ సభ్యులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే మృతుని సోదరుడు పోలీస్ శాఖలో ఉండడంతో గతంలో పెట్టిన ఎస్సీ, ఎస్టీలు పెట్టిన కేసులు తప్పుడువని కొట్టి వేయడం పట్ల భాదితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే అప్పు తీర్చమని అడిగిన వారిని బెదిరింపులకు గురి చేస్తూ తిరిగి వారే కేసులు పెడతామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. వెంటనే తమకు న్యాయం చేయాలని సుమారు గంటసేపు స్టేషన్ ముందు బైటాయించారు. తమకు న్యాయం జరిగేంత వరకు స్టేషన్ నుండి పోయేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. పోలీసులు సర్దిచెప్పి భాదితులను ధర్నా విరమింపజేశారు.

## గీతపనివారల సంఘం బలోపేతానికి కృషి చేయాలి

*గార్ల, డిసెంబర్13 ప్రభాతవార్త:*

తెలంగాణ గీతపనివారల సంఘం రాష్ట్రంలో మరింత బలోపేతానికి సంఘం ఆద్వర్యంలో మరింత కృషికి పాటుపడాలని అందుకు ప్రతిఒక్కరు సహకారం అందించాలని సంఘం రాష్ట్రకార్యదర్శి పోగుల శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ గీతపనివారల సంఘం 65వ వార్షికోత్సవాల సందర్భంగా హైదరాబాద్ పట్టణంలోని షీర్ధాదిగూడలో వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఈసందర్భంగా మండల కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోదుడు తోడేటి కొమరయ్య ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత65సంవత్సరాలుగా సంఘం సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు సాగిస్తున్నామన్నారు. సహకారాసంఘాలను సాధించుకోవడం, వృత్తిరిత్య చెట్టుపై నుండిపడి మరణిస్తే 5లక్షల ఎక్స్‌గ్రేషియా, సొసైటికి 5ఎకరాలలో తాటి,ఈతచెట్లను పెంచడం, 50యేండ్లు దాటిన గీతకార్మికుడికి పెన్షన్, తదితర హక్కులను పోరాడి సాధించుకోవడం జరిగిందన్నారు. గీతసంఘాల, కులసంఘాల నాయకులు నిజమైన చరిత్ర గీతకార్మికులు తెలుసుకోవాలని, సంఘం అభివృద్ధికి ప్రతిఒక్కరు విధిగా భాగస్వాములు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి చిర్రా వెంకటేశ్వర్లుగౌడ్, జిల్లా అద్యక్షులు గొంతు రాంమ్మూర్తిగౌడ్, దొడ్లరాంబాబుగౌడ్, పొన్నం వెంకటేశ్వర్లుగౌడ్, తదితరులున్నారు.

## దళిత జర్నలిస్టులకు దళిత బంధు ఇవ్వాలి

*మహబూబాబాద్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:*



వివిధ పత్రికలలో, మీడియాలో విధులు నిర్వహిస్తున్న దళిత జర్నలిస్టులకు దళిత బంధుతో పాటు డబుల్ బెడ్‌రూం, అక్రిడేషన్ కార్డులు, ఇంటి స్థలం లేనివారికి స్థలాలు ఇవ్వాలని దళిత జర్నలిస్టుల సంఘం నాయకులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం పనిచేసే ప్రతి దళిత జర్నలిస్టుకు ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే సంక్షేమ పథకాలను అమలు చేయాలని, ప్రతి జర్నలిస్టు కుటుంబానికి ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సమన్వయ కమిటీ నాయకులు గొర్రె చిట్టబాబు, కట్కూరి ప్రసాద్, జిన్నా లచ్చయ్య, హెచ్. మహేందర్, ధర్మారపు శ్రీనివాస్, ఇరుకుల కిరణ్ కుమార్, వంకాయలపాటి తిరుమల రావు, తప్పెట్ల రాజు, దర్శనం సాయికుమార్, జెల్లి శ్రావణ్, కట్కూరి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం

బచ్చన్నపేట, డిసెంబరు13 ప్రభాతవార్త :



దేశంలో ఉన్న నిరుపేద ప్రజలకోసం టీఆర్ఎస్పార్టీ బీఆర్ఎస్పార్టీగా అవతరించిందని, పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్‌లు దరఖాస్తు చేసుకున్న కొన్ని రోజులనే వారికి ఆడబ్బులు అందేవిధంగా మన జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కృషిచేస్తున్నారని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి అన్నారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సహకారంతో లింగంపల్లి గ్రామానికి సీహెచ్.బాలరాజు, టి.మల్లయ్య, గోపాల్‌నగర్ గ్రామానికిచెందిన పర్వతం ఉప్పలయ్య, సాల్వాపూర్ గ్రామానిక చెందిన కె.నారాయణ, బచ్చన్నపేట గ్రామానికిచెందిన కామిడి లావణ్య, లెంకల రేణుక, ఏనుగుల పరమేష్, బోనకొల్లూరు గ్రామానికిచెందిన చిక్కుడు అంజయ్య బాధితులకు మొత్తం రూ.2.21లక్షల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను జనగామ జిల్లా రైతుబంధు అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డిచేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గిరబోయిన అంజయ్య, బావండ్లకృష్ణంరాజు, మండల కోఆప్షన్ సభ్యులు మహ్మద్ షబ్బీర్ అహ్మద్, బచ్చన్నపేట, నారాయణపూర్, గోపాల్‌నగర్, లింగంపల్లి గ్రామాల సర్పంచ్‌లు వడ్డెపల్లి మల్లారెడినడ, మాసాపేట రవీందర్‌రెడ్డి, కుందన మల్లేశం, పర్వతం మధుప్రసాద్, పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, మాజీసర్పంచ్ కాళ్లరవి, కామెడి శ్రీనివాస్, పడిగల కర్ణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బహిరంగసభకు బయలుదేరిన జిల్లానాయకులు

జనగామ, డిసెంబరు13 ప్రభాతవార్త :



ఎస్ఎఫ్ఐ జనగామజిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాల నాయకులు ఉస్మానియా యూనివర్శిటీ బహిరంగసభకు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ధర్మభిక్షం మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ అఖిలభారత మహాసభలు తెలంగాణలోని ఉస్మానియా యూనివర్శిటీ గడ్డ ఠాగూర్ ఆడిటోరియంలో డిసెంబరు 13నుంచి 16వరకు జరుగుతున్నాయని అన్నారు. మంగళవారం నిర్వహిస్తున్న బహిరంగ సభకు వేలాదిమంది విద్యార్థులు పాల్గొననున్నారని, జనగామ జిల్లానుంచి 800మంది కార్యకర్తలు హాజరవుతున్నారని అన్నారు. దేశంలో ప్రతీ ఒక్క విద్యార్థికి సమాన విద్య అందించాలని, శాస్త్రీయ విద్యవిధానం కోసం అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. దేశం నుంచి నలుమూలల రాష్ట్రాల నుంచి విద్యార్థి ప్రతినిధులు హాజరు కాబోతున్నారని, భవిష్యత్ కర్తవ్యాలు, తీర్మానాలు చేసుకుని ఉద్యమ రూపకల్పన కోసం ఈ మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. ఈసందర్భంగా మహాసభలు జయప్రదం చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సందీప్, నాయకులు దొడ్డి సురేష్, యాకు, అఖిల్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 13, ప్రభాతవార్త:

ప్రభుత్వోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తల్లిదండ్రుల సహకారంతో టై, బెల్టులు, గుర్తింపు కార్డులను పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలో శనిగపురం ప్రభుత్వోన్నత పాఠశాలలో 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు సౌకర్యాలు, వసతులు ఏర్పాటుచేస్తున్నామన్నారు. విద్యార్థులు సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించి తల్లిదండ్రుల ఋణం తీర్చుకొని సమాజానికి ఉపయోగపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి రంజాన్ అలీ, జలగం వీరాస్వామి, కవిత, చాగంటి ప్రభాకర్, వెంకటరమణ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పోషణలోపం ఉన్నపిల్లలకు సరైన ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పోషణ లోపంగల పిల్లలకు సూపర్‌వైజర్ల స్వయం పర్యవేక్షణలో ప్రతీరోజు కావాల్సిన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా స్త్రీ, శిశుసంక్షేమ శాఖ, ఆరోగ్యశాఖ వారికి సమన్వయ సమీక్ష సమావేశంలో భాగంగా తీవ్రలోప పోషణ, అతితీవ్ర లోపంపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్త్రీ, శిశుసంక్షేమశాఖ, ఆరోగ్యశాఖ సిబ్బందికి జిల్లాలోగల తీవ్రలోప పోషణ, అతి తీవ్ర లోపంగల పిల్లలకు అందుతున్న సేవలు, సౌకర్యాల గురించి ఆదేశాలు జారీచేయడం జరిగిందని, ఇందుకోసం ప్రస్తుతం డిసెంబరు నెలలో 0-5సంవత్సరాల పిల్లల్లో తీవ్ర లోప పోషణ పిల్లలు-314, అతి తీవ్ర లోప పోషణ పిల్లలు-78మంది కలిగి ఉన్నారన్నారు. వీరికి ప్రతీరోజు అరటిపండ్లు, నువ్వుల ఉండలు, పల్లిపట్టీలు, ఖర్జూర మొదలగునవి సూపర్‌వైజర్ల స్వయం పర్యవేక్షణలో అందించి ఎలాంటి లోప పోషణ లేకుండా స్వయంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అలాగే ఆరోగ్యశాఖను ప్రతీ ప్రైమరీ హెల్త్‌సెంటర్‌లో ఆ మండలం యొక్క సంబంధించిన లోప పోషణ అతి తీవ్రలోప పోషణ గల పిల్లల జాబితాను సిద్ధం చేసుకోవాలని, వారికి ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే గుర్తించి వైద్యసేవలు అందించి వారిని సాధారణ స్థితికి వచ్చేవిధంగా కృషిచేయాలన్నారు. వచ్చే మూడునెలల్లో అందరు పిల్లలు, స్థాయికి వచ్చేలా స్త్రీ, శిశు సంక్షేమశాఖ, ఆరోగ్యశాఖ కృషిచేయాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వెల్ఫేర్ ఆఫీసర్ జయంతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎ.మహేందర్, డీపీవో వసంత, జిల్లాలోని సీడీపీవోలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



## జెండా ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

జనగామ టౌన్, డిసెంబరు13 ప్రభాతవార్త :

దర్గాకు ఎలాంటి హాని జరగకుండా చూడాలని అధికారులను ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆదేశించడం అభినందనీయమని దర్గాకమిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాకూబ్‌పాషా, అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్ అన్నారు. జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్నటువంటి హజ్రత్ సయ్యద్ యాకూబ్ షావలి దర్గా రీజనల్ రింగ్ రోడ్డులో భాగగా దర్గా కోల్పోయేవిధంగా అధికారులు మార్కింగ్ పెట్టగా ఈసందర్భంగా ఎమ్మెల్యేకు, కలెక్టర్‌కు దర్గా కమిటీ సభ్యులు ఫిర్యాదు చేయగా వారి విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా ముస్లిం యువజన నాయకులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలియచేస్తూ ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేకు దర్గాకమిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యాకూబ్‌పాషా, అధ్యక్షులు మహమ్మద్ ఇస్మాయిల్ శాలువాకప్పి సన్మానించారు. అనంతరం ఆదివారం జరిగే హజరత్ సయ్యద్ యాకూబ్‌షావలి దర్గా వద్దజెండా ఉత్సవాలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వానించినట్లు తెలిపారు. దర్గావిషయంలో ప్రత్యేక శ్రద్ధతో సహకరించిన కౌన్సిలర్ మహమ్మద్ సమద్, కోఆప్షన్ సభ్యుడు జామియా మజీద్ అధ్యక్షులు మసి ఉర్ రహమాన్, పట్టణ అధ్యక్షులు తాళ్లసురేష్‌రెడ్డి, కౌన్సిలర్ అరవింద్‌రెడ్డిలకు అభినందనలు తెలియచేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, ముస్లిం యువజన నాయకులు పాల్గొన్నారు.



## క్రీడాస్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ కడియంశ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు13 ప్రభాతవార్త :

ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ కడియం కావ్య సౌజన్యంతో కడియం యువసేన ఆధ్వర్యంలో ఈనెల 15నుంచి నెలరోజుల పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న క్రీడాస్థలాన్ని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మంగళవారం పరిశీలించారు. టోర్నమెంట్‌లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని ఎమ్మెల్సీ కడియం నిర్వాహకులకు తెలిపారు.

**-టోర్నమెంట్‌ను జయప్రదం చేయాలి..:**

టోర్నమెంట్‌ను జయప్రదం చేయాలని రైస్‌మిల్లర్స్ అసోసియేషనన రాష్ట్ర ఉపాధ్యక్షులు బెలిదె వెంకన్న అన్నారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 15న ప్రారంభం కానున్న ఉమ్మడి వరంగల్ జిల్లా మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను దిగ్విజయం చేయాలని కోరారు. ఈ టోర్నమెంట్‌లో ఆడటానికి ప్రతీ జట్టు రూ.1వేయి రుసుము చెల్లించాలని, ప్రథమ బహుమతి రూ.50,116, ద్వితీయ రూ.30,116, మ్యాన్ ఆఫ్‌ది సీరీస్‌కు రూ.10వేలు, బెస్ట్‌బ్యాట్స్‌మెన్‌కు రూ.5వేలు, బెస్ట్‌బౌలర్‌కు రూ.5వేలు నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. క్రీడాకారులకు అన్నిమౌళిక వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒకజట్టులో ఆడిన ఆటగాడు మరోజట్టులో ఆడరాదని, మ్యాచ్‌లో అంపైర్‌దే తుది నిర్ణయమని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 8341428112 /8099593011 /9704024699 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఈనెల 14వరకు మాత్రమే నని ఇప్పటివరకు దాదాపు 60జట్లు పేరు నమోదు చేసుకోవడం జరిగిందని, ఇంకా 40జట్ల వరకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చాగల్లు సర్పంచ్ పోగుల సారంగపాణి, నమిలిగొండ ఎంపీటీసీ పురమాని రజాక్‌యాదవ్, జిల్లానాయకులు బూర్ల శంకర్, గాదెపాక సుధాకర్‌బాబు, రాజేష్‌నాయక్, కడియం యువసేన అధ్యక్షులు ఎలమకంటి నాగరాజు, నియోజకవర్గ సోషల్‌మీడియా ఇన్‌చార్జి ఎండి.హఫీజ్, కడియం యువసేన మండల అధ్యక్షులు జీడిప్రసాద్, ఇల్లందుల విజయ్, సంపత్‌రాజ్, పాల్గొన్నారు.



## ఘనంగా పూర్ణాహుతి హోమం

జఫర్‌గఢ్, డిసెంబరు13 ప్రభాతవార్త :

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో పాండురంగ భక్తుల ఆధ్వర్యంలో పూర్ణాహుతి హోమంను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ బేబి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ పాండురంగ భక్తుల దీక్ష మంచి కార్యక్రమం అని, దీనివల్ల ప్రజలకు మంచి జరుగుతుందని, గ్రామంలో శాంతియుతమైన వాతావరణం ఉండాలని, అందరు పిల్లా పాలలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి పుణ్యమూర్తిశర్మ, భక్తులు రాజమౌళి నరహరినారాయణ, మాజీ ప్యాక్ డైరెక్టర్ కుంబోజి శ్రీను, విద్యాకమిటీ చైర్మన్ కుంబోజి మాధవులు, సీనియర్‌నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, నర్సింగోజు స్వామి, మండల ఎల్లయ్య, రాంరెడినడ, విజయ్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మునగాల, డిసెంబర్ 13 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు అందించే ప్రతి పథకం సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కళాజాత ప్రదర్శన అనంతరం ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని తప్పులు, ఒప్పులు సరిచేసుకోవాలని కోరారు. గ్రామాల్లో నిరంతరం గ్రామ పారిశుద్య కార్మికులకు చెత్తను అందించి గ్రామాలను పరిశుభ్రంగా చేయాలని, నాటిన మొక్కలు సంరక్షించి పచ్చదనం వెల్లివిరిసేలా చూడాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సారధి కళాకారులు పల్లెల లక్ష్మణ్, కాటి నాగరాజు, పల్లెల రాము, గడ్డం ఉదయ్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, కుందమళ్ల నాగలక్ష్మి, గజ్జి మంజుల, గ్రామ సర్పంచ్ కొప్పు ప్రమీల మంగయ్య, కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అల్పాహారానికి ఆర్థిక సహాయం అందించిన ఉపాధ్యాయురాలు

అనంతగిరి, డిసెంబర్ 13 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కొల్లు రామతులసి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల సందర్భంగా అందించే అల్పాహారానికి అయ్యే ఖర్చును భరించేందుకు ముందుకు వచ్చారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రతి ఏటా ప్రత్యేక తరగతుల సందర్భంగా విద్యార్థుల అల్పాహారానికి అయ్యే ఖర్చును ఆమె స్వచ్ఛంధంగా భరిస్తున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది ఖర్చును కూడా తానే స్వయంగా భరిస్తానని హామీ ఇస్తూ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అల్పాహారానికి గాను ప్రతి ఏటా రూ. 5-6 వేల వరకు ఖర్చు అవుతుందని, తాను రిటైర్ అయ్యే వరకు ప్రతి ఏటా ఖర్చు భరిస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, పలువురు ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.

## ధనుర్మాస వేడుకలకు ఏర్పాట్లు

నడిగూడెం, డిసెంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని సిరిపురం శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఈ నెల 16 నుండి ధనుర్మాస వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే జనవరి 14 వరకు వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మొక్కా నర్సయ్య, ఆలయ అర్చకులు వేదాంతం చక్రధరాచార్యులు తెలిపారు. శ్రీ ఆండాల్(గోదాదేవి) అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నెల రోజుల పాటు నిర్వహించనున్నారు. సుప్రభాతం, అర్చన, కుంకుమ సహస్రనామ అర్చన, తిరుప్పావై నివేదన, నీరాజనమంత్రపుష్ప తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. జనవరి 2న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారదర్శనం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నడిగూడెం శ్రీ కోదండరామసా ్వమి దేవస్థానంలో కూడా వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

## నిరుపయోగంగా విద్యుత్ స్తంభం

నడిగూడెం, డిసెంబర్ 13 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెంలో విద్యుత్ స్తంభం గత రెండేళ్లుగా నిరుపయోగంగా ఉంటుంది. నడిగూడెం కోట సమీపంలో విద్యుత్ తీగలను ఏర్పాటు చేసేందుకు స్తంభాన్ని ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌కో అధికారులకు సదరు స్తంభానికి చుట్టుపక్కల ఇళ్లలోని సర్వీస్ వైర్లను బిగించాలని కోరినప్పటికీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. కొన్ని సర్వీస్ వైర్లు సదరు స్తంభానికి బిగిస్తే ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఈ క్రమంలోనే విద్యుత్ స్తంభాన్ని అక్కడ ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్తంభాన్ని వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పిఆర్, మిషన్ భగీరథ అధికారుల నిఘా కరువు

మర్రిగూడ, డిసెంబర్ 13 ప్రభాతవార్త



గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణంపై సంబంధిత అధికారుల నిఘా పూర్తిగా కరువైందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. పంచాయితీరాజ్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణంలో సర్పంచ్‌లతో కుమ్మక్కై ప్రభుత్వ నిధులను పంచుకోవడంలో గత నాలుగు సంవత్సరాలుగా పంచాయితీలలో వేసిన సీసీ రోడ్ల నిర్మాణంలో నిఘాను చూపించడం ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజాప్రతినిధులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో మిషన్ భగీరథ అధికారులు, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయితీరాజ్ అధికారులు గైర్హాజరవుతూ ఆయా గ్రామాల సిసి రోడ్ల నిర్మాణ నివేదికలను కానీ నల్లాల కనెక్షన్ వివరాలను నివేదికలను జిల్లా అధికారులకు సమర్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని సభలో పలుమార్లు ఎ ంపిపి ఆధ్వర్యంలో ఫిర్యాధు చేశారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టే ముందు ఇరువైపులా ఉన్న మిషన్ భగీరథ పైప్‌లైన్, గ్రామపంచాయితీ నీటి పైప్‌లైన్‌లు మరమ్మత్తులు చేపట్టినట్లయితే అనువుగా లేకుండా ఇష్టారాజ ్యంగా అధికారులు ఆయా గ్రామాల సర్పంచ్‌లతో లోపాయికారి ఒప్ప ంద ం చేసుకున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం తలపెట్టిన మిషన్ భగీరథ పైప్‌లైన్లను గ్రామపంచాయితీ నల్లా కనెక్షన్‌లను అదే విధంగా డ్రైనేజిల నిర్మాణ ంలో కూడా ఆయా శాఖల అధికారులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండి పర్యవేక్షించాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంతో నిఘా కొరవడిందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల స్థాయిలో కూడా సంబంధిత అధికారులు విధులకు హాజరు కావడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో పంచాయితీరాజ్, మిషన్ భగీరథ పైప్‌లైన్లను రోడ ్లకు ఇరు వైపులా మార్జిన్ ప్రదేశంలో ఏర్పాటు చేయాల్సి ఉండగా సంబంధిత అధికారులు పైప్‌లైన్లపై సిసి రోడుల నిర్మించడంతో పైప్‌లైన్లను మరమ్మత్తులు చేపట్టాల్సి వచ్చిన తరుణంలో సీసీ రోడ్లను పగులకొట్టాల్సి వస్తుందని, కేవలం అధికారుల అనాలోచిత నిర్ణయాల కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇందుకు ప్రత్యా మ్నాయాలను ఆలోచించాలని, సీసీ రోడ్లను ధ్వంస ం చేసి ప్రభుత్వ, ప్రజా ధనాన్ని దుర్వి ని యోగం చేయవద్దంటున్నారు. తక్షణం ఆయా గ్రామాల్లో నిర్మించతలపెట్టిన సీసీ రోడ్లపై అధికారుల నిఘా కరువైనట్లయితే జిల్లా అధికారులకు ఫిర్యాధు చేసి గ్రామాల్లో ఆందోళనలు చేపడతామని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# అనారోగ్యంతో మాజీ ఎమ్మెల్యే గడ్డం రుద్రమదేవి మృతి

నల్లగొండ టౌన్, డిసెంబర్ 13 ప్రభాతవార్త





మాజీ ఎమ్మెల్యే గడ్డం రుద్రమదేవి(65) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. 1985లో నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ స్థానంలో నందమూరి తారకరామారావు రాజీనామా అనంతరం ఆ స్థానం నుండి ఆమె ఉప ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. మునిస ్పల్ కౌన్సిలర్‌గా రాజకీయ జీవితం ప్రారంభించిన ఆమె 23 ఏళ్ల పిన్న వయస్సులోనే ఎమ్మెల్యేగా విజయం సాధించడం జిల్లా రాజకీయాల్లో విశేషంగా నిలిచింది. రుద్రమదేవి టిడిపిలో చాలా కాలం పాటు పనిచేశారు. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెకు ఇద్దరు కుమారులు రాజీవ్‌రెడ్డి, విజయ్‌రెడ్డి, కుమార్తె రాధికరెడ్డి ఉన్నారు. వైద్యురాలిగా అమెరికాలో స్థిరపడిన కుమార్తె రాధికారెడ్డి వచ్చిన తరువాత అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

**ప్రజాప్రతినిధులు, నాయకుల సంతాపం:**

రుద్రమదేవి మృతిపై శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రి జగదీష్‌రెడ్డి, సహా పలు పార్టీల నాయకులు తమ సంతాపం తెలిపారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రుద్రమదేవి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఫోన్‌లో కుటుంబ సభ్యులను పరామర్శించారు. నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి రామగిరిలోని ఆమె నివాసంలో పార్థీవదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి రుద్రమదేవి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రుద్రమదేవి మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాడ సంతాపం తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. నల్లగొండ తెలుగు దేశం పార్టీ పార్లమెంటరీ అధ్యక్షుడు నెల్లూరి దుర్గాప్రసాద్ రుద్రమదేవి మృతి పట్ల సంతాపం తెలిపారు. టిడిపి కౌన్సిలర్‌గా, ఎమ్మెల్యేగా ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు.

## బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

మర్రిగూడ, డిసెంబర్ 13 ప్రభాతవార్త




బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ యశోద అన్నారు. మంగళవారం మండలంలోని మ ర్రిగూడ, వట్టిపల్లి, శివన్నగూడ, సరంపేట, లెంకపల్లి గ్రామాల్లో వేర్వేరుగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో వారు ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించిన పోస్టర్లను వారు ఆవిష్కరించి మాట్లాడారు. బాలల కోసం రూపొందించిన చట్టాలు పటిష్టంగా అమలు చేయాలన్నారు. అనంతరం బాలల హక్కులు, లింగ వివక్షత, బాల్య వివాహాలు అరికట్టడం, బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపిటిసిలు, అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, వివోఎలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల బస్‌లు ఫిట్‌నెస్ కలిగి ఉండాలి

మర్రిగూడ, డిసెంబర్ 13 ప్రభాతవార్త

మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బస్సులన్నీ ఫిట్‌నెస్ తప్పనిసరిగా కలిగి ఉండాలని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సిలివేరు విష్ణు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల బస్‌లకు ఫిట్‌నెస్ సకాలంలో చేయించుకోవాలని, అనుభవం కలిగిన డ్రైవర్లను మాత్రమే నియమించుకోవాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సరికాదని, విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించకపోతే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట ఆదర్శ పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పందుల కృష్ణగౌడ్, కమ్మగూడ టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కొయ్య ఆరోగ్యం, హరికృష్ణ, రాంబాబు, నవీన్, శేఖర్ ఉన్నారు.

